

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్


హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 11 | నవంబర్ | 2025 | పేజీలు : 18


ప్రముఖ కవి, రచయిత

## అందెశ్రీ కన్నుమూత

వరంగల్ ప్రాముఖ్యతను వివరించిన అందె శ్రీ



2 లో

## కన్నుల పండువగా జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి కళ్యాణం

కళ్యాణానికి హాజరై పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కడియం

భారీగా తరలివచ్చి కళ్యాణాన్ని వీక్షించిన భక్తులు



లింగాల ఘణపురం నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత వైభవంగా శ్రీ రామ చంద్ర స్వామి వారి కళ్యాణం నిర్వహిం చడం చాలా సంతోషంగా ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామంలోని శ్రీ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మిగతా 2లో..

## మావోయిస్టు సభ్యురాలు లొంగుబాటు

పోరు కన్నా ఊరు మిన్న అవగాహన ఫలితం : ఎస్పీ శబరీష్



6 లో




# జలుబు... దగ్గు



### పెరుగుతున్న డెంగీ కేసులు


### పిల్లలకు, వృద్దులకు న్యుమోనియా ముప్పు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 10, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో చలి మొదలైంది. దాంతో పాటు దగ్గు, జలుబు , గొంతునొప్పి ఫ్లూజ్వరం, ఆయాసం కేసులు క్రమంగా పెరుగుతు న్నాయి. వాటితో పాటు ఈ ఏడాది జనవరి నుండి నవంబర్ 8 వరకు 240 మంది డెంగీ బారిన పడినట్లు సమాచారం. అయితే వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో దగ్గు , ఆయాసం , గాలి పీల్చుకో వడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య పెరుగు తుంది. ప్రధానంగా న్యుమోనియా, అస్తమా అలర్జీ తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉందని అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు పేర్కొంటున్నారు. వ్యాధి నిరో ధకశక్తి తక్కువగా ఉన్న వారిపై తీవ్ర

మిగతా 2లో..

## ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ప్రారంభం

జేఎన్ఎస్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జెండా ఊపి ర్యాలీకి శ్రీకారం





## షార్ట్ సర్క్యూట్‌తో క్లాత్ స్టోర్ దగ్ధం

2 లో



## ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపాలి కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 10 మేజర్ న్యూస్: సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు అధికారులు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 41 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 41 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల అధికారుల బాధ్యతని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో క్లాత్ స్టోర్ దగ్ధం





నర్సంపేట నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగి ఓ బట్టల షాపు పూర్తిగా దగ్ధమైన సంఘటన వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని జయశ్రీ టాకీస్ సమీపంలో గల శివరామ క్లాత్ స్టోర్ లో చోటుచేసుకుంది. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఇంట్లో ఉన్న ఇద్దరు వ్యక్తులు ప్రమాదాన్ని గమనించి బయటికి పరుగులు తీసి ప్రాణాలతో బయటపడినట్లు తెలుస్తుంది.దీనితో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని సమాచారం.ఈ ప్రమాద ఘటనలో షాపులోని దుస్తులు ,విలువైన వస్తువులు కాలిపోయాయి.రూ 80 లక్షల నష్టం సంభవించిందని షాప్ యజమాని బొప్పరాతి రాజు తెలిపాడు. షాప్ లో ఉన్న బట్టలు మొత్తం కాలిపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని షాప్ యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జలుబు... దగ్గు

మొదటి పేజీ తరువాయి..

ప్రభావం చూపిస్తోందని అంటున్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులకు సీజనల్ వ్యాధులతో బాధపడే వారి సంఖ్య పెరుగుతుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అస్తమా, న్యుమోనియా , గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారికి చలికాలం చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్యులు పేర్కొంటు న్నారు. న్యుమోనియాతో బాధపడే వారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### న్యుమోనియా ముప్పు...

ఊపిరితిత్తులకు సోకే ప్రాణాలు తీసే వ్యాధుల్లో న్యుమోనియా ఒకటని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పిల్లకు ఈ వ్యాధి సోకినప్పుడు ఊపిరితిత్తులు ఉబ్బి శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. అంతే కాదు వేగంగా ఊపిరి పీల్చుకుంటారని, చలికాలంలో ఈ వ్యాధి సోకే అవకా శాలు ఎక్కువగా ఉన్నాయని తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధి



బారిన పడకుండా ఉండవచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.పబ్లిక్ ప్రదేశాల్లోకి వెళ్లినప్పుడు ముఖానికి మాస్క్ అడ్డు పెట్టుకోవడం చాలా మంచిదని, వ్యాధిగ్రస్తులు కోలుకోవ డానికి వైద్యులు రాసిన మందులు క్రమం తప్పకుండా వాడాలని, ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోవాలని పేర్కొంటున్నారు.



## ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ప్రారంభం

హనుమకొండ, నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: డీడీజ (స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్, చెన్నై , డైరెక్టర్ రిక్రూటింగ్, ఏఆర్ఓ సికిం ద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ సోమవారం ఉదయం హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడి యంలో (జేఎన్ఎస్) ప్రారంభమైంది.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సుమారు ఉదయం 2:30 గంటలకు సైన్యాధికారుల సమక్షంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం అనంత రం ఆదిలాబాద్ , వనపర్తి జిల్లాల అభ్యర్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. రెండు జిల్లాల నుండి 794 మంది వ్రాత పరీక్షలో అర్హత సాధించగా, 624 మంది హాజరై హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఫిజికల్ ఫిట్నెస్, ఇతర పరీక్షల్లో పాల్గొన్నారు.సైన్యాధికా రుల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల అభ్యర్థులు ఇప్పటికే వ్రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, నవంబర్ 10 నుండి 22 వరకు ఫిజికల్ ఫిట్నెస్ , మెడికల్ పరీక్షలను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఎదుర్కోనున్నారు. కార్యక్రమానికి సైన్యాధికారులు, జిల్లా యువజన, క్రీడా అధికారి అశోక్ కుమార్ గుగులోతు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ర్యాలీ సాఫీగా సాగేందుకు జేఎన్ఎస్ స్టేడియంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఒక ఫైర్ ఇంజిన్ సిద్ధంగా ఉంచగా, మరొకటి రిజర్వ్లో ఉంచారు. అత్యవసర వైద్య సేవల కోసం రెండు 108 అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, ఆరోగ్య శాఖ తరఫున 28 మంది వైద్యులు, 104 మంది పారా మెడికల్ సిబ్బంది షిఫ్ట్ వారీగా విధుల్లో పాల్గొన్నారు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎగిఇ) నిరంతర శుభ్రతను నిర్ధారించింది. మార్షలింగ్ ఏరియా, హ్యాండ్బాల్ కోర్ట్, బాస్కెట్బాల్ కోర్ట్, ట్రాక్, కబడ్డీ హాల్, రెజ్లింగ్ హాల్ వద్ద తగినంత మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు.వేదిక మొత్తం లైటింగ్ మరియు జనరేటర్ బ్యాకప్ సదుపాయం కల్పించబడింది. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆర్మీ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. సైన్య సిబ్బందికి ఇండోర్ స్టేడియం మరియు యూత్ హాస్టల్ వద్ద వసతి ఏర్పాట్లు చేయబడ్డాయి. అభ్యర్థుల కోసం తాగునీరు మరియు టెంట్ సదుపాయాలు కల్పించారు. వేదిక ప్రధాన ద్వారం మరియు పరిసర ప్రాంతాల్లో కఠిన పోలీసు భద్రత అమలు చేశారు. ఆర్మీ జారీ చేసిన ఐడీ కార్డులు కలిగిన వారికే ప్రవేశం అనుమతిస్తున్నారు.మార్షలింగ్ ఏరియాలో నుంచి ప్రారంభమయ్యే ప్రక్రియ అభ్యర్థుల రిక్రూట్మెంట్ ప్రక్రియ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మార్షలింగ్ ఏరియాలో ప్రారంభమవుతుంది. అభ్యర్థులను రాత్రి 10 గంటల సమయంలో ఈ ప్రాంతంలోకి అనుమతించి, వారి సర్టిఫికెట్లు మరియు ప్రవేశ పత్రాలు పరిశీలిస్తారు.

## కన్నుల పండువగా జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి కళ్యాణం

మొదటి పేజీ తరువాయి..



నిర్వహించిన స్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. శ్రీ రామచంద్ర స్వామి వారి కళ్యాణ వేడుకకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించేందుకు



అశేషంగా తరలివచ్చిన భక్తులు ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పను లు, భక్తులకు కల్పించిన వసతుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జీడికల్ శ్రీ రామచంద్ర స్వామి ఆలయ



అభివృద్ధికి, భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత 2ఏళ్లలో ఆలయ అభివృద్ధికి కోటి 10లక్షలు కేటాయించినట్లు తెలిపారు. అలాగే జనగామ నుండి జీడికల్ వరకు 8 కోట్ల 30లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు, శ్రీరామ నవమి నాటికి ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఆలయ అభివృద్ధి కోసం 5కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆమోదం రాగానే ఆలయ అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. ఆలయం ప్రాశస్త్యాన్ని గుర్తించి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించాలని కోరారు. ఇప్పటికే నా పిలుపు మేరకు కొంత మంది దాతలు విరాళాలు అందజేశారని తెలిపారు. దాతలు ఇచ్చే విరాళాలు ఆలయ అభివృద్ధికి మాత్రమే వినియోగించబడతాయాన్ని అన్నారు. కావున దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూత

### వరంగల్ ప్రాముఖ్యతను వివరించిన అందె శ్రీ

హనుమకొండ , నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: ప్రముఖ కవి , రచయిత అందెశ్రీ (64) కన్నుమూశారు. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పేరుగాంచిన పల్లెలను కీర్తిస్తూ అందె శ్రీ రచించిన గల గల గల గల గజ్జెల బండి ఘల్లు చూడు...ఓరుగల్లు చూడు అనే పాట ఆయన లేదని ఫెల్లు మంటోంది. కాకతీయులు ఏలిన ఖిల్లా వరంగల్, వేయిస్తంభాల గుడి, పెంబర్తి హస్తకళలు, రజాకార్ల ను తరిమి కొట్టిన మద్దూరు మండలంలోని వీరబైరాన్ పల్లిని, జాతీయ విప్లవకారులనుగన్న జాగోరే జనగామ చూడు అంటూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాముఖ్యతను పాటలో చాటి చెప్పారు.

## 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం

# కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హనుమకొండ, నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. దేశ చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని



అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగో కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ,పీడీ డిఆర్డీఓ మేన శ్రీను, జిల్లా సివిల్ సప్లై అధికారి ఎండి వాజిద్ అలీ , వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మావోయిస్టు సభ్యురాలు లొంగుబాటు

### పోరు కన్నా ఊరు మిన్న అవగాహన ఫలితం : ఎస్పీ శబరీష్

ములుగు ప్రతినిధి, నవంబర్10, మేజర్ న్యూస్ సూర్య : జిల్లాలో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన మహిళా సభ్యురాలు మడవి సోమీ (30) సోమవారం జిల్లా పోలీసు అధికారి డాక్టర్ శబరీష్ సమక్షంలో లొంగి శాంతియుత జీవనం వైపు అడుగుపెట్టింది. ఆదివాసీ ప్రాంతాల్లో ములుగు పోలీసులు చేపట్టిన పోరు కన్నా ఊరు మిన్న – మన ఊరికి తిరిగి రండి అవగాహన కార్యక్రమం ప్రభావంతో ఈ లొంగుబాటు జరిగినట్లు ఎస్పీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సరెండర్ విధానంలో భాగంగా మడవి సోమీకి రూ.25 వేల పునరావాస ఆర్థిక సహాయం అందజేశారు. జనవరి 2025 నుండి ఇప్పటివరకు మొత్తం 85 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగి సమాజంలో కలిశారని ఎస్పీ వివరించారు. లొంగిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు రివార్డులు, వైద్య సేవలు, నివాస సౌకర్యాలు మరియు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సమాజంలో తిరిగి స్థిరపడేందుకు మద్దతు అందిస్తోందని తెలిపారు. మావోయిస్టులు రహస్య జీవితం విడిచి కుటుంబాలతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని కోరుతూ అవగాహన



కార్యక్రమాలు, కౌన్సిలింగ్లు నిరంతరంగా కొనసాగుతున్నాయని ఎస్పీ శబరీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## భక్తులకు పాలు వితరణ



కాళేశ్వరం నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం క్షేత్రంలో కార్తీకమాసం సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో భక్తులకు అనుగుణంగా కాళేశ్వరం గ్రామ వాస్తవ్యులు పూజారి గట్టు రాము శేషు దంపతులు తమ కూతురి పేరుమీద పాల వితరణ చేయడం జరిగినది సుమారు 100 లీ. పాలు వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది2

### అందెశ్రీ మరణం తెలంగాణ కళా కుటుంబానికి తీరని లోటు - కోరే అరవింద్



ములుగు, నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : పశువుల కాపరిగా జీవితం ప్రారంభించి పదాలతో కవిత్వాన్ని పండించిన అక్షర శిల్పి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, కవి, రచయిత, తెలంగాణ సాహితీ శిఖరం అందెశ్రీ మరణం తెలంగాణ కళా కుటుంబానికి తీరని లోటని కళా స్టూడియోస్ అధినేత కోరే అరవింద్ అన్నారు. జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అంటూ కోట్లాది గొంతుకల చేతనగా మారిన తెలంగాణ గీతం ద్వారా అందెశ్రీ తెలంగాణ ఆత్మను శాశ్వతం చేశారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయన పాత్ర అమూల్యమైందని, ఆయన రాసిన ప్రతి పాదం ప్రజల గుండెల్లో నిత్యం మారుమ్రోగుతుందని అన్నారు. పాలపిట్టలే నా పాడవాయనా, అందెల సవ్వడి ఆగిపోయినా పల్లె గుండెలు తల్లడిల్లేనా వంటి పదాలతో అందెశ్రీ మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కోరే అరవింద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ములుగు జిల్లా సంక్షేమ శాఖ

ములుగు ప్రతినిధి, నవంబర్10, మేజర్ న్యూస్ సూర్య : రాబోయే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం – 2025 సందర్భంగా రాష్ట్ర స్థాయిలో దివ్యాంగుల వ్యక్తులు, సంస్థలకు పురస్కారాలు అందించ నున్నట్లు ములుగు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి తుల రవి తెలిపారు. ఈ పురస్కారాలకు అర్హులైన వ్యక్తులు లేదా సంస్థలు ఈనెల 19 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి శాఖ అధికారిక వెబ్సైట్ డబ్ల్యూడీఎస్సి డాట్ తెలంగాణ డాట్ గోవ్ డాట్ ఇన్ లో ఉన్న మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. మరిన్ని వివరాల కోసం ములుగు జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్జెండర్ సంక్షేమ శాఖ కార్యాలయాన్ని పనివేళల్లో సంప్రదించవచ్చని జిల్లా సంక్షేమ అధికారి తుల రవి తెలిపారు.



# ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

### కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ప్రతినిధి, నవంబర్10, మేజర్ న్యూస్ సూర్య : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి., సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్, మొత్తం 61 దరఖాస్తులు అందాయని తెలిపారు. వీటిలో భూ సమస్యలు 7, గృహ నిర్మాణ శాఖకు 11, పెన్షన్ 10, ఉపాధి కల్పనకు 3, ఇతర శాఖలకు సంబంధించినవి 30 దరఖాస్తులుగా ఉన్నాయని వివరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మిగతావి సంబంధిత అధికారులకు బదిలీ చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ త్రాగునీటి సమస్యలు, సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీఐ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వినతి



ములుగు, నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలో సీసీఐ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించి, పత్తి పంటను పాత పద్ధతిలో కొనుగోలు చేయాలని ములుగు జిల్లా కలెక్టర్కి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ఎన్. నారాయణ మాట్లాడుతూ, పత్తి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రేమ శాతాన్ని 12 నుంచి 20 శాతానికి పెంచాలని, ఎల్–1, ఎల్–2, ఎల్–3 పద్ధతిని రద్దు చేయాలని, కిసాన్ కాపాస్ యాప్ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. ఎకరానికి 12 గంటల పత్తిని కొనుగోలు చేసే విధానం అమలులోకి తేవాలని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విదేశీ పత్తి దిగుమతులు పెంచి భారత రైతులను దోపిడీ చేస్తోందని, 11 శాతం దిగుమతి సుంకం ఎత్తివేయడం రైతాంగానికి నష్టం కలిగించిందని విమర్శించారు. కేంద్రం మరియు రాష్ట్రం రైతులను కాపాడే చర్యలు వెంటనే తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.డి. అంజాద్ పాషా, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఎం. రాజారాం, నాయకులు సంపత్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

# అన్ని వసతులు కల్పించాలి

### వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### జిల్లా అధికారులతో మంత్రుల వీడియో కాన్ఫరెన్స్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10,మేజర్ న్యూస్ (సూర్య): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని జిల్లా అధికారులకు మంత్రులు వీడియో కాన్ఫరెన్స్లో సూచించారు.సోమవారం హైద్రాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరాల, సహకార, సంబంధిత అధికారులతో ధాన్యం,కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లా సమీకృత కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని,



వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాలలో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు, వచ్చే మూడు నాలుగు వారాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు, మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తిస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయవంతంగా నిర్వహించాలని తెలిపారువీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ పిడి మధుసుధన రాజు, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, ఆర్డీవో జైపాల్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, గిరిజన కార్పొరేషన్ అధికారి దేవ, మెప్మా పీడీ విజయ, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ తో దరఖాస్తు లను పరిష్కరించండి

### ఈ నెల 13 న కలెక్టరేట్ ఉద్యోగులకు, మీడియా కి మెడికల్ క్యాంపు

### ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను సందర్శించండి

### పర్యవేక్షణ నిరంతరం ఉండాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్య ల పైన వినతులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వీకరించారు. అనంతరం వివిధ అంశాల మీద జిల్లా అధికారులతో కలెక్టర్ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లు పెండింగ్ లేకుండా అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయి లో పరిష్కరించాలన్నారు.ఈ నెల 13 వ తేదీన కలెక్టరెట్ లోని ఉద్యోగులందరికి, ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా వారికి కలెక్టరెట్ లో మెడికల్ క్యాంపు నిర్వహణ ఉంటుందని దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా అధికారులు,మండల స్పెషల్ అధికారులు, తహసీల్దార్ లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా కొనుగోళ్లు జరగడం తో పాటు అన్ని రిజిస్టర్ ల నిర్వహణ సవ్యం గా ఉండేలా చూడాలన్నారు.మండల స్పెషల్ అధికారులు వారి పరిధి లో గల పాఠశాల లను అలాగేఅన్ని సంక్షేమశాఖ ల అధికారులు వారికి సంబందించిన హాస్టల్ లను సందర్శించి మెనూ ప్రకారం



విద్యార్థులకు భోజనం పెడుతున్నారా లేదా అని పరిశీలించాలన్నారు. చలి తీవ్రత మొదలైన నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా మొదలుపెట్టిన మెడికల్ క్యాంపుల ను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కొత్తగా వచ్చిన ఎంపీడీఓ లకు ఇందిరమ్మ ఇల్లు, జిల్లా గ్రామీణభివృద్ధి, వివిధ శాఖల కు చెందిన అంశాల మీద వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ట్రైని స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ తేజస్విని, డి ఆర్డీ వో పీడీ వసంత, కలెక్టరేట్ ఏ ఓ శ్రీకాంత్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



సూర్య



# గ్రామస్థాయి పరిపాలన విధానంపై అవగాహన ఉండాలి

### ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ప్రయత్నం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారులతో సమీక్ష సమావేశం





భూపాలపల్లి,సూర్య ప్రతినిధి నవంబర్ 10 మేజర్ న్యూస్: గ్రామ స్థాయి పరిపాలనా విధానాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో శిక్షణా సివిల్ సర్వీసెస్ అధికారులు, విద్యా, వైద్య, వ్యవసాయ, మహిళా, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ, డిఆర్డీఓ, ప్రణాళిక శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులు గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులపై ప్రత్యక్ష అనుభవం అవసరమని, అందుకోసం ఫీల్ లెవల్ ఫంక్షనరీలతో సమన్వయం, గ్రామాలలోని ప్రజలతో నేరుగా ఇంటరాక్షన్ జరగాలని సూచించారు. సేవలు, సంక్షేమ పథకాల అమలు, సమస్యల తక్షణ పరిష్కారంపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. పలిమెల, మహా ముత్తారం మండలాల్లో అధికారులతో కలిసి ప్రాంతాలను సందర్శించి మహిళా సంఘాలు, రైతులు, యువతతో ఇంటరాక్షన్ కావాలని సూచించారు. పలిమెల, మహా ముత్తారం మండలాలను నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించిందని, ఐదు సెక్టారులుకు సంబంధించి 49 ఇండికేటర్లు, 81 పారామీటర్లు నిర్దేశించినట్లు తెలిపారు. జిల్లాలో 76 శాతం అడవులు విస్తరించి ఉన్నాయని వివరించారు. 12 మంది అధికారులు రెండు బృందాలుగా పలిమెల, మహా ముత్తారం మండలంలో పర్యటన చేయనున్నారని,ఈ పర్యటనకు సంబంధించి నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, అవసరాలను తెలుసుకుని ఆచరణలోకి తీసుకువెళ్లే విధంగా యంత్రాంగానికి సూచనలు చేయాలని సూచించారు. అధికారుల పర్యటనకు స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్వీసెస్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, వ్యవసాయ అధికారి బాబూరావు, డిఆర్డీఓ బాల కృష్ణ, సీపీఓ బాబూరావు, సంక్షేమ అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం, పత్తి కొనుగోళ్లలో కార్మికుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి

### మంత్రి ఉతమ్‌కుమార్ రెడ్డి




ములుగు ప్రతినిధి, నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్రంలో ధాన్యం రవాణా, దిగుమతిలో లేబర్ కొరత రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార, మార్కెట్, రవాణా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ రామకృష్ణారావు, పౌర సరఫరాల కార్యదర్శి స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 8,452 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 6,838 కేంద్రాలు ప్రారంభించామని, మిగిలిన 1,614 కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ఈ ఏడాది 8.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వం సిద్ధమైందని, రవాణా, గోదాములు, కార్మికుల లభ్యతలో ఎటువంటి అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ నెలలు రైతుల పంటల కొనుగోలుకు కీలకమని, మొంథా తుఫాను ప్రభావంతో 1.10 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయిన రైతులకు అన్ని విధాల అండగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా, వేగంగా కొనుగోళ్లు జరిగేలా చూడాలని, కౌలు రైతుల ధృవీకరణ ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ రైతుల కష్టానికి తగిన ఫలితం అందేలా పకడ్బందీగా కొనుగోళ్లు జరగాలని, చెల్లింపులు త్వరగా జరగడానికి ట్యాబ్ ఎంట్రీలు వేగవంతం చేయాలని, తుఫానుతో తడిసిన పంటలను కూడా కొనుగోలు చేయాలని తెలిపారు. కాటన్, సోయా పంటల విషయంలో సిసిఐతో చర్చించి రైతులకు సౌకర్యం కల్పిస్తామని, కొనుగోలు కేంద్రాల దగ్గర మిల్లులను మ్యాపింగ్ చేసి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి, డి.ఆర్.డి.ఓ శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేనీ, డీఎం రాంపతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






### ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ,నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకు గా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమ వారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిడబ్ల్యూ ఓ రాజమణి లతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల ప్రజలు నుండి వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖాధి కారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి తమ పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని, పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తుదారులకు లిఖితపూర్వకంగా తెలుపుతూ సరైన సూచనలు అందించాలని తెలిపారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 165 దరఖాస్తులు స్వీకరించగా, అందులో భూ సమస్యలు 45, గృహ నిర్మాణ శాఖకు 15, కలెక్టరేట్ 15, జిడబ్ల్యూ ఎంసీ 8, పోలీసు శాఖ 6 ఇతర శాఖలకు సంబంధించినవి 76 దరఖాస్తులను సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల సందర్శనలో విద్య తో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించేలా పర్యవేక్షించాలన్నారు. అలాగే పాఠశాలల్లో శుభ్రత, తాగునీటి సౌకర్యాలు , హాస్టల్ వాతావరణం మెరుగుపర్చే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడంలో స్ఫూర్తి కార్యక్రమం జిల్లాలో మంచి ఫలితాలు ఇస్తున్న నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలు, ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొని విద్యార్థుల మానసిక దృఢత్వాన్ని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### చిన్న నీటి పారుదల వివరాల గణాంక ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: చిన్న నీటిపారుదల గణాంక వివరాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హల్ లో 7వ చిన్న నీటి పారుదల గణాంక నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిన్న నీటిపారుదల కింద వచ్చే సహజ, మానవ నిర్మిత బోరుబావులు చెరువులు, కుంటలు, కాలువలు తదితర వివరాలన్నింటిని పకడ్బందీగా సేకరించాలని తెలిపారు. సర్వే నిర్వహణ కొరకు గ్రామీణ స్థాయిలో జిపిఓలు, ఫీల్ అసిస్టెంట్లు, ఏఈఓ లు, పంచాయతీ కార్యదర్శులను ఎన్యుమరేటర్లుగా నియమించాలని అన్నారు. వివరాల నమోదుకు సంబంధించి నిర్దేశించిన అప్లికేషన్ గురించి సర్వే అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని వివరించారు. చిన్న నీటిపారుదల వివరాలన్నింటినీ ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి చిన కోట్యా నాయక్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు




## సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యాచరణ

**నగర మేయర్ గుండు సుధారాణి**

**జన సంచార ప్రాంతాల్లో వీధి కుక్కలు సంచరించకుండా అనిమల్ వెల్ఫేర్ బోర్డు నిబంధనలు పాటించాలన్న మేయర్**

**ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ శానిటేషన్ అధికారులతో సమావేశం**



వరంగల్ టౌన్, నవంబర్ 10 ,మేజర్ న్యూస్ సూర్య: నగరం లోని జన సంచార ప్రాంతాల్లో వీధి కుక్కలు ఉండకుండా సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణం గా కార్యాచరణ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో వీధి కుక్కల నియంత్రణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు మేయర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు నిబంధనలకు అనుగుణం గా నగరం లో జన సమూహ ప్రాంతాలైన పాఠశాలలు రైల్వే , బస్ స్టేషన్లు , ఆసుపత్రులు పార్కులు, ఆలయాలు తదితర ప్రాంతాల్లో వీధి కుక్కలు సంచరించకుండా తగు చర్యలు చేపట్టాలని ఇటీవల సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసిందని, అందుకు అనుగుణం గా అనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా (ఏ డబ్ల్యూ బి ఐ)వారి సూచనలను పరిగణలోకి తీసుకొని బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడానికి ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ శానిటేషన్ విభాగాలు సమన్వయం తో పనిచేయాలని అన్నారు. కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ ఈ సత్యనారాయణ ,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. జిల్లా ల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పష్టం చేసారు వీసీ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ చేస్తూ తేమ శాతం పేరుతో కొనుగోలు ఆలస్యం చేయకూడదని, ఏ ఈ ఓ లు అందుబాటులో ఉండి తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు పూర్తి అయిన ధాన్యం కి సంబందించిన వివరాలు వెంటనే ఆన్లైన్ లో నమోదు కావాలన్నారు. మిగతా 2 మొక్కజొన్న కేంద్రాలను కూడా త్వరగా ప్రారంభించాలన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు సమన్వయంగా పని చేసిపత్తి కొనుగోలు ప్రక్రియ సజావుగా అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్,పీడీ డి ఆర్డీ ఓ, సివిల్ సప్లై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు





# ధాన్యం రవాణా దిగుమతిలో ఇబ్బందులు లేకుండా చూడాలి

**సరిపడా లేబర్ ను ఏర్పాటు చేయాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్రంలో ధాన్యం రవాణా, దిగుమతిలో లేబర్ కొరత రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ధాన్యం, మొక్కజొన్న, సోయా, పత్తి కొనుగోళ్లపై అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకార, మార్కెట్, రవాణా శాఖలు, పౌర సరఫరాల సంస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కార్యదర్శి స్టీఫెన్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 8,452 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 6,838 కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. మిగిలిన 1,614 కేంద్రాలను అత్యవసరంగా ప్రారంభించేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది 8 లక్షల 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని పేర్కొన్నారు. రవాణా, గోదాముల నిర్వహణ, కార్మికుల లభ్యతలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూధాన్యం, పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ పంటల కొనుగోలులో నవంబర్, డిసెంబర్ ముఖ్యమని రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ జరగాలని స్పష్టం చేశారు. మొంథా తుఫాను ప్రభావంతో 1.10 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయాయని, రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వారికి అన్ని విధాల అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్శర్మ మాట్లాడుతూ≡ జిల్లాలో మొత్తం 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుతో సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.



పత్తి కొనుగోలుకు 4 సీసీఐ కేంద్రాలు ప్రారంభించగా, మరో కేంద్రం ఏర్పాటు ప్రక్రియలో ఉందని తెలిపారు. మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల్లో ఇప్పటికే వరి కోతలు జరుగుతున్నాయనీ, ఈ వారంలో మిగిలిన మండలాల్లో కూడా కోతలు ప్రారంభం అయ్యే అవకాశం ఉన్నందున కానుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాల్య నాయక్, వ్యవసాయ అధికారి బాబు రావు, రవాణాశాఖ అధికారి సంధాని తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళకు కార్తీక సోమవార శోభ

### గణపేశ్వరునికి నందీశ్వరునికి రుద్రాభిషేకం

### స్వామివారికి, భవాని మాతకు పట్టు వస్త్రాలు సమర్పించిన సిఐ దంపతులు

### పట్టు వస్త్రాలతో గణపేశ్వరునికి ప్రత్యేక అలంకరణ





గణపురం నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు కార్తిక సోమవారం శోభ సంతరించుకుంది. సోమవార పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. కార్తీక మాసం సందర్భంగా భూపాలపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, లక్ష్మి దంపతులు గణపేశ్వరునికి నందీశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి భవాని మాతకు పట్టు వస్త్రాలు చీరే సారే సమర్పించారు. అనంతరం స్వామివారిని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి దీపదానాలు చేశారు. పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.





# గ్రానైట్ లారీ డ్రైవర్లకు పోలీస్ కౌన్సిలింగ్

### మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవు

### డ్రైవర్లు తగినంత విశ్రాంతి తీసుకోవడం మూలంగా ప్రమాదాలను నిలువరించవచ్చు

### తొర్రూరు ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్

తొర్రూరు, నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు మండలంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై నిరంతరం సంచరిస్తున్న గ్రానైట్ లారీల డ్రైవర్లకు తొర్రూరు ఎస్సై గొల్లమూడి ఉపేందర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. సోమవారం తొర్రూరు పట్టణంలోని దుబ్బ తండ భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఆగి ఉన్న గ్రానైట్స్ లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రమాదాల నివారణపై పలు సూచనలు చేయడం జరిగింది. . ఈ





సందర్భంగా ఎస్ఐ ఉపేందర్ మాట్లాడుతూ, గ్రానైట్ లారీ డ్రైవర్లు అధిక బరువుతో వాహనాలు నడపకూడదని, వాహనాల స్పీడును నియంత్రించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలని సూచించారు. వాహనం నడిపే ముందు తగినంత విశ్రాంతి తీసుకోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి డ్రైవింగ్ చేసినట్లయితే వారిపై చట్టమరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా గ్రానైట్ లారీల అనుమతిపత్రాలు, రవాణా చలాన్లు తనిఖీ చేసి, అన్ని పత్రాలు సక్రమంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని డ్రైవర్లను ఆదేశించారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని ఆయన సూచించారు. అనంతరం వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఎక్కువ గుంతలమయంతో ప్రమాదాలు సంభవిస్తుండడంతో పోలీస్ అధికారులు స్పందించి జాతీయ రహదారిపై పడిన గుంతలను దగ్గరుండి తొర్రూరు ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్ పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజు, పరమేశ్, బావ్ సింగ్, మధు, అలాగే లారీ డ్రైవర్లు, క్లీనర్లు తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్లలో దేవాదాయ శాఖ రెవిన్యూ ఇన్స్పెక్టర్ కవిత పూజలు



గణపురం నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో కార్తీక సోమవారం దేవాదాయ శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నందనం కవిత కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం వారిని శాలువాలు పూలమాలలతో అర్చకులు నాగరాజు ఘనంగా సన్మానించారు.

## అందెశ్రీకి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళి



గణపురం రూరల్, నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కవి రచయిత అందెశ్రీ మృతి తీరనిలోటని బీసీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం అంద శ్రీ మృతితో జేఏసి నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జయ జయహే తెలంగాణ పాటతో తెలంగాణ కీర్తి ప్రపంచానికి చాటిన అందెశ్రీ గొంతు మూగబోయిందనీ ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేయలేరని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మండల అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి జిల్లా జేఏసీ కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొలుసాని లక్ష్మీ నరసింహారావు పంచాయతీ కార్యదర్శి ఉమ్మల విజేందర్ మాజీ ఎంపిటిసి అశోక్ రెడ్డి మాజీ సర్పంచ్ గంధం సుధాకర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎలకపల్లి రమేష్ దూడపాక శ్రీనివాస్ కొయ్యల శంకర్ ఇంజపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ప్రజావాణి కార్యక్రమానికి 158 అర్జీలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను కలెక్టర్ కు తెలియజేయగా ఓపిగ్గా విన్నారు. వెంటనే సంబంధిత అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు 158 అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతం గా పరిష్కరించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



వరంగల్ టౌన్, నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య: గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతం గా పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా. రాజేష్ , పన్నుల అధికారి రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో పత్తికొనుగోళ్లు చేపట్టాలి

### కలెక్టర్ దివాకర టీఎస్

### జిన్నింగ్ మిల్లులలో కొనుగోళ్లు ప్రారంభం



ములుగు ప్రతినిధి, నవంబర్10, మేజర్ న్యూస్ సూర్య : రైతులకు ఇబ్బందులు కలుగకుండా సకాలంలో పత్తికొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. సోమవారం ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని అన్నంపల్లి రోడ్డులోగల శ్రీ సాయి లక్ష్మీ నరసింహ కాటన్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని, జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్కు సంబంధించిన ఏర్పాట్లతోపాట ఎంఎస్పీ ధరకు చెలల్ఇంపులు చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, తూకం చెల్లింపు ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. పత్తి కొనుగోళ్లు సీసీఐ ద్వారా మద్దతు ధరకు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని, సమస్యల పరిష్కారం సాంకేతిక లోపాలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తేమశాతం పరశీలనలో నిబంధనలు పాటించాలన్నారు. రైతులు కిసాన్ కపాస్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సోనియా, ప్రజా ప్రతినిధులు, మిల్ అసోసియేషన్ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 10,మేజర్ న్యూస్ (సూర్య): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలోఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోనీ వివిధ ప్రాంతాల నుండి వచ్చి సమస్యలు, వినతులు, పరిష్కారం నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ప్రజల సమస్యలను విని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి పరిష్కార మార్గం దిశగా సూచనలు సలహాలు దరఖాస్తుదారులకు అందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.మహబూబాబాద్ పట్టణం రాజీవ్ కాలనీకి చెందిన గుర్రం కృష్ణవేణి తను దివ్యాంగురాలని నిరుద్యోగంతో ఆర్థికంగా ఆదుకోవాలని తను ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసి ఉన్నామని ఏదైనా ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు.దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన కొత్తపల్లి మల్లమ్మ, తన భూ సమస్య పరిష్కరించాలని దరఖాస్తు చేశారు, మరిపెడ మండలం బురహానాపురం గ్రామానికి చెందిన కోట దామోదర్ రెడ్డి, పంట రుణాన్ని మాఫీ చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.పెద్ద వంగర మండలం చిన్న వంగర గ్రామానికి చెందిన ఉమేష్ రెడ్డి తన గ్రామంలో అర్హత లేకున్నా కొంతమంది పెన్షన్లు తీసుకుంటున్నారని అట్టి వాటిని అరికట్టాలని దరఖాస్తు చేశారు.ఇలా తదితర సమస్యలపై ఈ సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు.మొత్తం దరఖాస్తులు (84 )వచ్చాయని వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందన్నారు.ఈ ప్రజా వాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వ్యవసాయ శాఖ అధికారులు విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, హార్టికల్చర్ అధికారి జి.మరియన్న, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, వెల్ఫేర్ అధికారిని సబిత, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, మెప్మా పిడి విజయ, ఎంప్లాయిమెంట్ అధికారిని రజిత, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, వివిధ మండలాల డిప్యూటీ తాసిల్దారులు, మున్సిపల్ మేనేజర్లు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.





# ఓవరాల్ చాంపియన్లుగా స్టేషన్ ఘనపూర్ గురుకుల విద్యార్థులు



స్టేషన్ ఘనపూర్,నవంబర్ 10,మేజర్ న్యూస్(సూర్య):ఈనెల 6 నుండి 8 వరకు యాదాద్రిభువనగిరి జిల్లా రాజపేటలో జరిగిన 11 వ జోనల్ స్థాయి క్రీడాపోటీలలో స్థానిక సాంఘిక సంక్షేమ (పల్లగుట్ట క్రాస్) గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి అండర్ 14,17,19 ఇయర్స్ విభాగాల్లో ఓవరాల్ చాంపియన్లుగా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ బి. రఘుపతి తెలిపారు. వీరు అండర్ 14 విభాగంలో ఖో ఖో, టెన్నికాయిట్ లో ప్రథమ స్థానం అండర్ 17 ఇయర్స్ విభాగంలో టెన్నికాయిట్ లో ప్రథమ,హ్యాండ్ బాల్, ఖో- ఖో లో ద్వితీయ స్థానం అండర్ 19 విభాగంలో చెస్, టెన్నికాయిట్ లో ప్రథమ హ్యాండ్ బాల్ లో ద్వితీయ స్థానం సాధించి అథ్లెటిక్స్ లో 19 ఇయర్స్ విభాగంలో సీహెచ్ పవన్ 100 , 200, 400 మీటర్ల పరుగులో ప్రథమ, ఎల్. చరణ్ 1500,5000 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, 17 ఇయర్స్ విభాగంలో కె. విగ్నేష్ 800, 1500 మీటర్ల పరుగులో ద్వితీయ, ఎం. మహేష్ 100,200,400 లో రెండవ స్థానం, అరవింద్ షాట్ పుట్ డిస్కస్ త్రో లో ద్వితీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా 14 ఇయర్స్ విభాగంలో వెంకటదుర్గ 200,400 మీటర్ల పరుగు లో ద్వితీయ, భానుతేజ డిసికస్ త్రో లో ద్వితీయ, జీవన్ షాట్ పుట్ లో ద్వితీయ స్థానం పొంది అథ్లెటిక్స్ లో టీమ్ గేములో ఓవరాల్ చాంపియన్లుగా నిలిచి అందర్నీ ఆకట్టుకొని పలువురి అభినందనలు పొందారని క్రీడల సమన్వయ కర్త మరియు ఫిజికల్ డైరెక్టర్ జి. శ్రీనివాస్, పిఈటీ లక్ష్మన్, ప్రవీణ్ కోచ్ తెలిపారు. అత్యంత ప్రతిభతో అనేక బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను కళాశాల సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ జయేందర్, డాక్టర్ పవన్ కుమార్ సైదులు, చారి సార్లు శంకరమ్మ సూపరిండెంట్ అధ్యాపక అధ్యాపకేతర బృందం సోమవారం అభినందించారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలి

### మొబైల్ వాడకం తగ్గించాలి

### తహసిల్దార్ - ఎండి రియాజుద్దీన్

### ఎస్.ఐ - అనిల్ కుమార్

### మండల ప్రగతి సమాఖ్యలో స్నేహ సంఘాలకు శిక్షణ







గీసుగొండ నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువు పట్ల ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని గీసుగొండ తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్ విద్యార్థులకు సూచించారు.సోమవారం మండలంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు రాధిక అధ్యక్షతన స్నేహ లీడర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గీసుగొండ మండల తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికల కోసం సెర్ప్ ఆధ్వర్యంలో యూనిసెఫ్ వారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు,ఈ వయస్సు పిల్లలతో స్నేహ సంఘాలను తయారుచేసి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి,వారి అభిరుచులను,కళలను నెరవేర్చుకోవడానికి ఈ స్నేహ సంఘాలు చాలా ఉపయోగపడతాయని తెలిపారు.ప్రతిరోజు ప్రత్యేకంగా ఒక గంట ఆరోగ్యం,లక్ష్యం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. జంక్ ఫుడ్ తినడం వల్ల అనేక రకాల శారీరక రుగ్మతలు ఏర్పడతాయని దీనిని దూరం చేయడానికి ఇంట్లోని పదార్థాలు తీసుకోవాలని,షాపులలో ,మాల్స్ లలో దొరికే ఆహార పదార్థాలలో రకరకాల రసాయనిక పదార్థాలు వాడుతున్నారని దీనివల్ల భవిష్యత్తులో అనేక ఆరోగ్య రుగ్మతలు వచ్చే ప్రమాదం ఉందని సూచించారు.భయం వదిలిపెట్టినప్పుడే విజయాలు మన వెంట ఉంటాయని, విద్య పట్ల పూర్తి నిబద్ధతతో ప్రతి ఒక్కరూ కలను సహకారం చేసుకోవడానికి 14 నుండి 18 సంవత్సరాల వయసు చాలా ముఖ్యమని,స్నేహ ద్వారా మంచి పద్ధతులు అలవాట్లు నేర్చుకుంటారని రాబోయే సమాజానికి ఆదర్శవంతంగా నిలవాలని సూచించారు.అనంతరం ఎస్.ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు తరచుగా అనవసరంగా మొబైల్ వాడకం పట్ల చాలా సమయాన్ని వృధా చేస్తున్నారని,అనవసరమైన యాప్ లను డౌన్లోడ్ చేయడంతో మనకు తెలియకుండానే మొబైల్ లో ఉన్నటువంటి రకరకాల పర్మిషన్లను వారికిస్తూ మన వ్యక్తిగత ఫొటోస్,వివరాలు అన్నీ కూడా సైబర్ నేరస్తుల్లో చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని తెలిపారు.దీనివల్ల బెదిరింపులకు గురి అవుతున్నారని,ఆర్థికంగా,మానసికంగా పిల్లలు వారి కుటుంబ సభ్యులు బాధపడుతున్నారని పేర్కొన్నారు. మొబైల్ పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని,పిల్లల హక్కులు,చట్టాల విషయంలో అవగాహన కలిగి ఉండడం ద్వారా,వ్యక్తిగతంగా,సమాజపరంగా లాభం జరుగుతుందని తెలిపారు.మంచి అలవాట్లు,మనిషిని మహోన్నతంగా తీర్చిదిద్దుతాయని, సమాజంలో ఒక గొప్ప వ్యక్తిగా ఎదగడానికి 14 నుండి 18 సంవత్సరాల వయస్సు లో పాటించిన పద్ధతులే జీవితంలో గొప్పగా మారుస్తాయని,సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930, బాలికల హక్కులు బాల్యవివాహాలు బాల కార్మికులు లాంటి అంశాలలో 1098, పోలీస్ సేవలు కోసం 100 టోల్ ఫ్రీ నెంబర్లను వినియోగించుకోవలని ఎస్. ఐ సూచించారు.స్నేహ సంఘ లీడర్ల శిక్షణలో భాగంగా మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ 14 నుండి 18 సంవత్సరాల బాలికల కోసం ప్రత్యేకమైన స్నేహ కార్యక్రమాన్ని మండలంలో అమలు చేస్తున్నామని,ఈ పిల్లలు రేపటి భవిష్య భారతదేశానికి గొప్ప ఆస్తి అని,వీరిని సమాజంలో గొప్పగా ఎదిగేటట్టు ఇప్పటినుండి వారి భవిష్యత్ కలను లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు నడిచే విధంగా స్నేహ సంఘాలు పనిచేయాలని అన్నారు.మండల హెల్త్ ఆఫీసర్ శరణ్య మాట్లాడుతూ సరైన పౌష్టికాహారం తీసుకోవాలని,తీసుకాకపోతే రక్తహీనత సమస్య వస్తుందన్నారు.పిల్లలకు రాబోయే రోజుల్లో రక్త పరీక్షలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమైక్య ప్రతినిధులు శారద,శిల్ప, సీసీ లు సురేష్, నరసయ్య, నాగరాజ్, జయంతిక, హెల్త్ వింగ్ లక్ష్మీబాయి,జోష్మిన్, మండలంలోని వివిధ గ్రామాల నుండి 14 నుండి 18 సంవత్సరాల బాలికలు పాల్గొన్నారు.



## వందేమాతరం గేయం ఉత్సవాల్లో రాఘవపూర్ విద్యార్థులు

స్టేషన్ ఘనపూర్, నవంబర్10,మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు ఆదివారం హైదరాబాద్ లోని బొల్లారంలో గల రాష్ట్ర పతి నిలయం ను సందర్శించారు.ఈ సందర్భంగా 150 సంవత్సరాల వందేమాతరం గేయం ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులు వందేమాతరం గేయం ఆలపించారు.ఇది రాష్ట్రపతి నిలయం సోషల్ మీడియా గ్రూపులలో పంచుకుంటారు.ఈ అవకాశం దక్కడం తో విద్యార్థుల సంతోషానికి అవధులు లేవు.రాష్ట్ర పతి నిలయం ప్రకృతి రమణీయత అలాగే ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు మైమరచి పోయారు.ఇది వారి జీవితంలో మరిచి పోలేని సందర్భం అని అన్నారు.విద్యార్థుల తల్లి తండ్రులు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. తదనంతరం సాలార్జంగ్ మ్యూజియంను సందర్శించిన విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## తాగు నీటి పైపులైన్ మరమ్మతులు చేపడతాం

### ఆర్డబ్ల్యూఎస్ డీఈ సునీత



తాడ్వాయి నవంబర్ 10మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని నర్సింగాపూర్ వాటర్ ట్యాంక్ సమీపంలో ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో తాగు నీరు సప్లై అవుతున్న పైపులైన్ మరమ్మత్తు పనులను త్వరలోనే చేపడుతామని ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ సునీత తెలిపారు. సోమవారం ఆమె మండల కేంద్రంలో లీకేజీ లను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ శాఖ ఆధ్వర్యంలో పైప్ లైన్ మరమ్మతు పనులు చేపడతామన్నారు. రోడ్డుపై లీకేజీ అవుతున్న నీటిని పరిశీలించి ఎన్ హెచ్163 అధికారులతో మాట్లాడి వారి సమన్వయంతో మరమ్మతులు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

# అందెశ్రీ మరణం సాహితి రంగానికి తీరని లోటు

### టియూఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్



మల్హార్, నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : అందెశ్రీ ఆకస్మిక మరణం తెలంగాణ రాష్ట్ర సాయితీ రంగానికి తీరని లోటని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (టియూ ఎఫ్) భూపాలపల్లి జిల్లా ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. సోమవారం అందెశ్రీ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రూపశిల్పి, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి పూడ్చలేనిదని జన జాతరలో మన గీతం జయకేతనమై ఎగరాలి అంటు అందెశ్రీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని తన పాటలతో ఉధృతం చేసి రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా రమేష్



కాటారం, నవంబర్ 10, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సీనియర్ జర్నలిస్ట్ గాదె రమేష్ (విజయ క్రాంతి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటేశ్వర్లు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూజర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై పై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్న రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రడం భరత్ ఔదార్యం

### ప్రమాదకర మూలమలుపు వద్ద పిచ్చి మొక్కలు తొలగింపు



గీసుగొండ నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): రహదారికి ఇరువైపులా మొలిచిన పిచ్చిమొక్కలు పెరగడంతో రోజురోజుకూ రోడ్డుపైకి వ్యాపిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.తాజాగా ఆదివారం మచ్చాపూర్ అపెక్స్ కళాశాల ప్రమాదకర మూలమలుపు వద్ద కారు ప్రమాదానికి గురైంది.అత్యవసర పరిస్థితిలో ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయాలంటే వారికి గగనమే అవుతోంది.వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి రోడ్డుపైకి వ్యాపిస్తున్నాయి.కాగా రోడ్డు మలుపుల వద్ద ఈసమస్య ఎక్కువగా ఉంది. ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడటం లేదని వాహనదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.అధికారులు రహదారి నిర్వహణ గాలికి వదిలేయడంతో సమస్య పరిష్కారం కావడం లేదు.తెలంగాణ రాష్ట్ర ఆర్జిపిఆర్ఎస్-ఎస్ఓబి,జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భరత్ తన స్వంత ఖర్చులతో జేసీబి సహాయంతో రోడ్డును కప్పేస్తున్న పిచ్చి మొక్కలు తొలగించి తన సేవా భావాన్ని చాటుకున్నారు.

# నిర్మాణం మధ్యలోనే ఆగి... నిర్లక్ష్యానికి బలైన ఆరోగ్య కేంద్రం!

శిథిలావస్థలో చెన్నాపూర్ ఉప కేంద్ర భవనం

పూర్తి కాని నిర్మాణం... పాడైపోతున్న ప్రజా ధనం

పాత అద్దె భవనంలో అరకొర వసతులతో వైద్య సేవలు

పనులు పూర్తి చేసి ప్రారంభించాలని గ్రామస్తుల విజ్ఞప్తి

రెండు నెలల్లో వినియోగంలోకి తెస్తాం

మండల వైద్యాధికారి డా. హిమబిందు



రేగొండ, నవంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి రేగొండ మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణం నిర్లక్ష్యానికి బలై మధ్యలోనే ఆగిపోవడంతో పాడైపోతూ శిథిలావస్థకు చేరుకుంది. సుమారు ఐదు వేల జనాభా గల రూపిరెడ్డిపల్లి, చెన్నాపూర్, దామరంచపల్లి, చెంచుపల్లి(నాలుగు) గ్రామాలను కలుపుకుని వైద్య సేవలు అందించేందుకు ఈ భవన నిర్మాణాన్ని తలపెట్టారు. జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా, 'పల్లె దవాఖాన' పేరిట గత ప్రభుత్వం హయాంలో రూ.20 లక్షల వ్యయంతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర నిర్మాణం చేపట్టారు. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే నిత్య వైద్య సేవలు, మాతా,శిశు సంరక్షణ, వయోవృద్ధులు, బాలింతలకు సహాయం అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు ఇప్పుడు ప్రజల నిరాశకు కారణమైంది.

### పూర్తి కాని నిర్మాణం... పాడైపోతున్న ప్రజా ధనం

గోడలు, పైకప్పు పనులు పూర్తయినా తలుపులు, కిటికీలు అమర్చకపోవడం, విద్యుత్, నీటి సదుపాయాలు లేకపోవడంతో భవనం వాడుకలోకి రాలేదు. కాలక్రమేణ గోడలు తేమ పట్టి పెచ్చులు ఊడిపోతుండగా, గదుల్లో చెత్త పేరుకుపోవడం, జంతువులు తిరగుతూ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారి భవనం శిథిలావస్థకు చేరుతోంది. ప్రస్తుతం పాత అద్దె భవనంలో



అరకొర వసతులతోనే వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారు. రోగులు తగిన సదుపాయాల్లేక ఇబ్బంది పడుతున్నారు.

### పనులు పూర్తి చేసి ప్రారంభించాలి : గ్రామస్తులు

భవన నిర్మాణ పనులు పూర్తి చేసి సేవలు ప్రారంభిస్తే మాకు గ్రామంలోనే చికిత్స లభిస్తుందని, పట్టణాలకు పరుగులు తీయాల్సిన అవసరం ఉండదని గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణ చర్యలు తీసుకొని భవనాన్ని వినియోగంలోకి తేవాలని వారు కోరుతున్నారు.

### రెండు నెలల్లో వినియోగంలోకి తెస్తాం

### మండల వైద్యాధికారి డా. హిమబిందు

ఈ విషయమై మండల వైద్యాధికారి డా. హిమబిందు ను వివరణ కోరగా.. పాత గుత్తేదారు పనులు ఆలస్యం చేయడంతో కాంట్రాక్ట్ రద్దు చేసి, కొత్త గుత్తేదారునికి బాధ్యతలు అప్పగించామని, ఇంకో రెండు నెలల్లో పనులు పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని తెలిపారు.



## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థినికి గ్రామస్తుల సన్మానం, ఆర్థిక సహాయం

తాడ్వాయి నవంబర్ 10మేజర్ న్యూస్ సూర్యమండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన పురుషోత్తం శ్రీజ, తల్లిదండ్రులు ధర్మయ్య,పద్మ దంపతుల కుమార్తె శ్రీజ, బాగా కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీట్ సాధించింది.ఆమెలో డాక్టర్ అవ్వాలనే ఆశతొనే బాగా చదివి మొదటి సారిగా సంగారెడ్డి నుండి వరంగల్ ప్రతిమ కాలేజీ లో సీట్ సాధించిన ఆమెను కాల్వపల్లి గ్రామస్థులు సన్మానించి ఆర్థిక సహాయం 8500 రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను, తుడుందెబ్బ డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పుల జగన్, మాజీ సర్పంచ్ లు సిద్ధబోయిన శ్రీనివాస్,యలం శంకరయ్య, పెద్దలు గోపనబోయిన కొమరయ్య, సిద్ధ బోయిన నర్సింగరావు, పీరీల నరేష్,యాషాడపు మల్లయ్య, కొప్పుల కిష్టయ్య, దుభాసి సుధాకర్, తిప్పనపల్లి ఎల్లస్వామి, పురుషోత్తం నారాయణ, నర్సయ్య, స్వామి, శ్రీను, రమేష్, నారాయణ, బాబు, నర్సింహులు, సాయికిరణ్, నరేష్, తిప్పనపల్లి సారయ్య, పుర్రి స్వరూప, భూషబోయిన మొగిలి, విజయ్ లు తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

### సమిష్టిగా సమస్యలపై పోరాడాలి

### ఇండ్ల స్థలాలు ఇండ్లు సాధించుకోవాలి

### జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజే ఎఫ్ ప్రధాన లక్ష్యం

### రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 10 మేజర్ న్యూస్: జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలనీ, సమిష్టిగా ఉండి... సమస్యలపై పోరాడిఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించుకోవాలనీ,జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన లక్ష్యమని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటేశ్వర్లు తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. జర్నలిస్టులకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి



కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతురనితెలిపారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుల కు అక్రిడిటేషన్ కారడ్స్ అందించటం లో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా గడ్డు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టు యూనియన్ల భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూనియన్లకు అతీతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని,రానున్న రోజులలో మీడియాస్థితిగతులు మరింత జటిలంగా మారనున్నాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులంతా సమన్వయంతో సమిష్టిగా ఉండాలని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని సూచించారు. జిల్లా కమిటీలలో ఉన్న బాధ్యులు, సభ్యులు యూనియన్ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరూ ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. సమన్వయంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వరరావు,జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతల కుమార్ యాదవ్, గాదె రమేష్, కోశాధికారి మండల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ములకల లక్ష్మారెడ్డి, కొండ్ర రమేష్, జాయింట్ సెక్రటరీలు తూటిచెర్ల దుర్గయ్య, సుంకరి శ్రీధర్, సామల ధనుంజయ,తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, కార్యదర్శి బండి కమలాకర్, కోశాధికారి ఏనుగుల భాస్కర్, ఉపాధ్యక్షులు తిరుపతి,జిల్లా మీడియా కన్వీనర్ పుల్ల సృజన్, కార్యవర్గ సభ్యులు రహీం పాషా, నామాల రమేష్,మంద జోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

### 16 లక్షల విలువైన సొత్తు రికవరీ... ముగ్గురు నిందితుల అరెస్ట్

### క్లూస్ టీం, గ్రామస్థుల సహకారంతో విజయవంతమైన ఆపరేషన్

### దొంగతనం చేసిన కేసును చేదించిన పోలీసులను

### అభినందించిన ఎస్పీ శబరీష్, డీఎస్పీ రవీందర్




ములుగు ప్రతినిధి, నవంబర్ 10,మేజర్ న్యూస్, సూర్య : ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో ఆదివారం జరిగిన దొంగతనం కేసును పోలీసులు 24గంటల్లోనే ఛేదించి 16లక్షల విలువైన సొత్తును రికవరీ చేయడంలో దసరా పోలీసులు విజయం సాధించారు. కేసుకు సంబంధించిన వివరాలను ములుగు డీఎస్పీ ఎన్.రవీందర్ సోమవారం వెల్లడించారు. గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామానికి చెందిన పుల్యాల రజిని ఈనెల 8న రాత్రి అదే గ్రామంలోని తన తల్లి ఇంట్లో నిద్రించి, తెల్లవారుజామున ఇంటికి తిరిగి వచ్చేసరికి దొంగతనం జరిగినట్లు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పస్రా సీఐ పత్తిపాక దయాకర్, పసర ఎస్సై అచ్చ కమలాకర్ ఆధ్వర్యంలో క్లూస్ టీం, గ్రామస్థుల సహకారంతో వేగవంతంగా దర్యాప్తు జరిపి 24గంటల్లోనే నిందితులను పట్టుకున్నారు. ఈ ఆపరేషన్లో పోలీసులు 12 తులాల బంగారం, 2.10లక్షల నగదు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం విలువ 16లక్షలు ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. బుస్సాపూర్ గ్రామానికి చెందిన కుక్కల రాజు, కండెల పద్మ, పెరుమాండ్ల భాగ్యలక్ష్మి అనే ముగ్గురు ఆర్థిక ఇబ్బందుల కారణంగా దొంగతనానికి పాల్పడినట్లు నిర్ధారించారు. కేసు ఛేదనలో సీఐ దయాకర్, ఎస్సై కమలాకర్, సీసీఎస్, క్లూస్ టీం సిబ్బంది కీలక పాత్ర పోషించగా, వీరిని ఎస్పీ శబరీష్, డీఎస్పీ రవీందర్ అభినందించారు.

## రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి అందరి సహకారం అవసరం : డాక్టర్ భూక్య అమర్ సింగ్



ములుగు, నవంబర్ 10, మేజర్ న్యూస్ సూర్య : భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నవంబర్ 26న ములుగు జిల్లా కేంద్రంలో జరగనున్న భారీ బహిరంగ ర్యాలీ, సమావేశాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని లంబాడీల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భూక్య అమర్ సింగ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రథమ విరాళంగా రూ. 5వేలను భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటీ సభ్యులు జన్ను రవి, నద్దునూరి రమేష్లకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం దేశానికి ఆత్మ అని, దాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు బహుజన వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మేధావులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. రాజ్యాంగాన్ని మార్చాలనే ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో బహుజనులు ఐక్యంగా నిలబడి అంబేద్కర్ ఆశయాలను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడడం మనందరి కర్తవ్యం అని, ఈ సమావేశం ద్వారా ప్రజల్లో రాజ్యాంగంపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల విశేష స్పందనతో నవంబర్ 26న జరగబోయే ర్యాలీ ములుగు జిల్లాలో రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమానికి కొత్త దిశా నిర్దేశం అవుతుందని డాక్టర్ భూక్య అమర్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేజీబీవీ ఉద్యోగాల నియామకం పారదర్శకంగా ఎంపిక చేయాలి

### సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



టేకుమట్ల నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ నియమాకాలు పారదర్శకంగా నిర్వహించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపా లపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సంబంధిత అధికారులను డిమాం డ్ చేశారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో సోమవారం ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మండల కేంద్రాల్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉన్న వాచ్ మెన్, స్వీపర్, స్కావెంజర్, అసిస్టెంట్ కుక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇట్టి నియామకానికి జిల్లా విద్యాశాఖ నుంచి గత రెండు నెలల క్రితం ఉద్యోగ ప్రకటన వెలువడిందని, అర్హత కలిగిన నిరుద్యోగులందరూ దరఖాస్తు చేసుకోగా ఉద్యోగ నియమాకాలలో నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరిగే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు. విద్యార్హతలు ఉన్న వ్యక్తులను పక్కన పెట్టి అధికార పార్టీ నాయకులు కొందరు వారి అనుచరులకు ఉద్యోగ నియామకాలు ఇప్పించే ప్రయత్నాలు చేస్తున్నారని, విద్యార్హతలు, రిజర్వేషన్లను పాటిస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సంబంధిత అధికారులను కోరారు. ఉన్నత విద్య ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను స్వీపర్ స్కావెంజర్ పోస్టులలో నియమించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని అట్టి విషయాన్ని సంబంధిత అధికారులు విరమించుకొని అన్ని అర్హతలు ఉన్న వ్యక్తులకు ఖాళీగా ఉన్న ఉద్యోగ నియమాకాలలో సముచిత స్థానం కల్పించాలని, లేనియెడల సంబంధిత నిరుద్యోగులచే ఆందోళన కార్యక్రమాలు ఉధృతంగా చేపడతామని సంబంధిత అధికారులను మారేపల్లి మల్లేష్ హెచ్చరించారు.



## స్వామిని దర్శించుకున్న జిల్లా గ్రంథాలయం చైర్మన్

కాళేశ్వరం నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ కోట రాజబాబు వారికి ముందుగా అర్చకులు మర్యాదపూర్వక స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించిన అనంతరం ఆశీర్వదించి తీర్థ ప్రసాదం అందజేయడం జరిగినది. వారి వెంట పి ఎ సిఎస్ చైర్మన్ చల్ల తిరుపతయ్య దంపతులు, మాజీ ఎంపీటీసీ మమతనాగరాజు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ మోసానికి గురైతే వెంటనే 1903కు కాల్ చేయాలి**

**అపరిచిత వ్యక్తులకు ఓటిపి,బ్యాంకు వివరాలు ఇవ్వవద్దు**

**గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్**



గీసుగొండ నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)నేటి సమాజంలో పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, దీనిపై అందరు అప్రమత్తంగా ఉండాలని గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ పేర్కొన్నారు.సోమవారం మండలంలోని వంచనగరి గ్రామంలోని కేజీబీవి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.అపరిచితులు ఫోన్లకు పంపించే మెసేజ్ లింకులను ఓపెన్ చేయవద్దన్నారు.విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. పోలీసు శాఖ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహి స్తుందన్నారు.ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా,ఏటీఎం పిన్,ఓటీఈ నెంబర్లు అడిగితే చెప్పవద్దన్నారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1903కు లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రజిత సారంగం,సీఆర్పీ తాబేటి వెంకటేశ్వర్లు, మంజుల, రమాదేవి ,రజిని, సౌమ్య ,దీపిక,శోభ,తిరుమల,విద్యార్థినులు పాల్గొన్నారు.



# కార్తీక పౌర్ణమి శివనామస్మరణతో మారుమోగిన శివాలయం

## శివాలయంలో శివునికి అభిషేకం

వెంకటాపురం నూగూరు నవంబర్ 11 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కార్తీక పౌర్ణమి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శివాలయంలో శివునికి పాలతో, పంచామృతంతో అభిషేకాలు





చేశారు. మూడవ సోమవారం కార్తీక పౌర్ణమి సదర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాల్లో కార్తీక శోభసంతరించుకుంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. దీంతో శివాలయాలలో భారీ ఎత్తున క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. ఆయా ఆలయాల వద్ద భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.





# బీసీ ఆక్రోశ సభను విజయవంతం చేయాలి



చిట్యాల నవంబర్ 10 మేజర్ న్యూస్: బీసీ రిజర్వేషన్స్ అమలు చేయాలను కోరుతూ ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించే బీసీల ఆక్రోష సభను విజయవంతం చేయాలని సోమవారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారం. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్ మాట్లాడుతూ దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయ బడ్డారని పేర్కొన్నారు. రాజకీయ, ఆర్థిక, విద్యా , ఉద్యోగ, వ్యాపార రంగాల్లో జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదన్నారు. బీసీ సమాజం మా వాటా మాకు కావాలి - మా అధికారం మాకు కావాలి అనే నినాదంతో తమ న్యాయ బద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో బీసీ యువకులు విద్యావంతులు మేధావులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా కామారెడ్డి లో జరగబోయే బీసీల ఆక్రోశ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ జేసీ సంఘం మండల కోఆర్డినేటర్ శీలపాక నాగరాజు, పుల్ల మల్లయ్య, కానుగుల కొమురయ్య, మేడిపల్లి శ్రీనివాస్, మాదాసు దేవేందర్, మాచర్ల రమేష్, ఉయ్యాల రమేష్, గోల్కొండ సతీష్, జన్నె యుగేందర్, గోల్కొండ సురేష్, పుల్ల అశోక్, నేరెళ్ల రమేష్, మట్టేవాడ కుమార్, గురుకుంట్ల కిరణ్, దాసరపు నరేష్, శాస్త్రాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి మహర్దశ

**- గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది**
**- ఆత్మకూరు మండల కేంద్రంలోని పలు గ్రామాలలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



ఆత్మకూరు నవంబరు 10, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండలం కొత్తగట్టు, గుడెప్పాడ్, హౌస్ బుజుర్గ్, కటాక్షపూర్, నీరుకుల్లా, పెంచికలపేట, కామారం, ఆత్మకూరు, అగ్రం పహాడ్, చౌళ్ళపల్లి గ్రామాలలో 1 కోటి 60 లక్షలతో చేపట్టిన సి ఆర్ ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తగట్టు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే మలకపేట గ్రామ శివారులోని వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి గ్రామానికి నాణ్య మైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న



వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం అగ్రంపహాడ్ జాతర కమిటీ చైర్మన్ శీలం రమేష్ ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు , కంచ రవికుమార్, మాజీ ఎంపీటీసీలు అర్షం వరుణ్ గాంధీ మాజీ ఉపసర్పంచ్చులు బండారి మొగిలి, లోక బోయిన దేవేందర్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి ,మండల ప్రధాన కార్యదర్శి ఉడుత మహేందర్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏర్కొండ రవీందర్, బోరిగం స్వామి ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, కాంగ్రెస్ మండల సమన్వయ సభ్యులు ఎం.ఏ. అబ్దుల్ గఫూర్, ముద్దం సాంబయ్య, ఎనక తల రవీందర్, నిల రాజు, మండల ప్రచార కార్యదర్శి అల్వాల రవి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమార్, లక్కర్స్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బుస్స శివ, కొమ్మినేని రాకేష్, ముదిగిరి లింగన్న, ఎగితే లింగన్న, వెన్నపురెడ్డి నాగరాజు, పొనుగోటి సత్యనారాయణ, పొనుగోటి శ్రీనివాస్, వడ్డేపల్లి ప్రసాద్, గుండె బోయిన శ్యామ్, తాళ్ళ కిరణ్, జన్ను సాంబయ్య, మందా సుధాకర్, ఉడుత రాజు, షేక్ ఇమామ్, దామెర రాజు, కుమార్, నవీర్, బషీర్ ,షరీఫ్, కరీం, ఎస్డి హుస్సేన్, బొబ్బిలి హుస్సేన్, గండు సురేందర్, అప్పారావు, బుస రామచందర్, రఘు ,బాబు, జల్లెల్ల బాబు తదితరులు పాల్గొన్నారు



# బాల్యవివాహం యత్నం

**- అడ్డుకున్న అధికారులు**



భీమదేవరపల్లి, నవంబర్ 10(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఓ బాలికకు వివాహం జరపాలనే తల్లిదండ్రుల యత్నాన్ని అధికారులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన ఓ 16 ఏళ్ల బాలికకు ఈ నెల 13న పెళ్లి చేయాలని తల్లిదండ్రులు ఏర్పాట్లు చేశారు. సమాచారం అందుకున్న చైల్డ్ లైన్ సిబ్బంది, ఐసిడిఎస్ అధికారులు వెంటనే బాలిక ఇంటికి వెళ్లి వివాహాన్ని ఆపివేశారు. అనంతరం బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం జరపాలని సూచించారు. బాల్య వివాహం వల్ల కలిగే అనర్థాలను కుటుంబ సభ్యులకు వివరించారు. అనంతరం బాలికను బాల సదనంకు తరలించారు. ఇందులో సిడిపిఓ స్వరూప, డిప్యూటీ తహసిల్దార్ సూర్య, ఐసిపిఎస్ అధికారిణి సునీత, చైల్డ్ లైన్ సూపర్వైజర్ ప్రభ, పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, ఏఎస్టియు ఎం.డి సమూయుద్దిన్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్, పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



దంతాలపల్లి,నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా మండలంలోని పెద్దముప్పారం గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు రమణ శర్మ,పవన్ శర్మ భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలతో శివలింగానికి అభిషేకం, వివిధ రకాల పూలతో స్వామివారిని అలంకరించారు.



ధూప దీప నైవేద్యాలను సమర్పించి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు.

# రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు పెద్దముప్పారం విద్యార్థి ఎంపిక

**- జిల్లా స్థాయి క్విజ్ పోటీ ప్రథమ స్థానంలో వినయ్**

**- ఎంఈఓ శ్రీదేవి**



దంతాలపల్లి,నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా స్థాయి క్విజ్ పోటీలో మండలంలోని పెద్దముప్పారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ శ్రీదేవి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టి - సాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలో ముప్పారం కలాన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి వినయ్ ఉత్తమ ప్రతిభను కనబరిచి మొదటి స్థానంలో నిలిచాడని,రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్విజ్ పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని, జిల్లా స్థాయిలో క్విజ్ పోటీలో మొదటి స్థానంలో నిలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చినందుకు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,తోటి విద్యార్థులు వినయ్ ని అభినందినట్లు తెలిపారు.

# అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్**



చెన్నారావుపేట నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర కవి, ఉద్యమకారుడు, సాహితీవేత్త అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు అని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్ధన రమేష్ పేర్కొన్నారు.ఆయన ఆకస్మిక మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు.తెలంగాణ సాహితీ లోకంలో ఒక మహానుభావుడిని, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయే కవిని కోల్పోయామని అన్నారు "జయ జయహే తెలంగాణ" పాట ద్వారా తెలంగాణ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని బలోపేతం చేసిన అందెశ్రీ గారి సేవలు మరువలేనివి. రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర అత్యంత కీలకమైంది," తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# రాజీ మార్గమే రాజమార్గం

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

## - లింగాలఘణపూర్ ఎస్సై బి శ్రావణ్ కుమార్

లింగాలఘణపురం నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : నవంబర్ నెల 15 న శనివారం నాడు జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని లింగాల ఘనపూర్ ఎస్సై పిలుపునిచ్చారు.ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాజీపడదగిన కేసుల్లో ఇరువర్గాల మధ్య పరస్పర అవగాహనతో పరిష్కారం కనుక్కోవడం వల్ల సమయం, ధనం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. రాజీ ద్వారా అందరికీ న్యాయం త్వరగా లభిస్తుందని పేర్కొన్నారు.ఏయే కేసులు రాజీకి అవునో తెలుసుకోండి.ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ పరమైన విభేదాలు, మోటార్ వాహన నిబంధనల ఉల్లంఘన, డ్రంకన్ డ్రైవ్, విద్యుత్ చౌర్యం, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ వంటి కేసులు రాజీపడదగినవని ఆయన వివరించారు.కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేయొద్దు చిన్న చిన్న తగాదాలపై కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేయకుండా,లోక్ అదాలత్ ద్వారా పరస్పర రాజీ చేసుకుని సమస్యలకు పరిష్కారం చేసుకోవాలని ఎస్సై సూచించారు.



# రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



హసన్ పర్తి నవంబర్ 10, మేజర్ న్యూస్, (సూర్య) : భారత వికాస్ పరిషత్ (బి.వి.పి) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ ఖోజానో క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన శారదా హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని తృతీయ బహుమతి గెలుచుకున్నట్లు బివిపి కార్యదర్శి కే సత్యనారాయణ, స్కూల్ కరస్పాండెంట్ సురేష్ ఒక ప్రకటనలు తెలిపారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో తెలంగాణ వ్యాప్తంగా 17 టీంలు ఒక్కో టీంకు నలుగురు చొప్పున 68 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ క్రమంలో జూనియర్స్ విభాగంలో పాల్గొన్న వరంగల్ శారద హై స్కూల్ విద్యార్థులు ఆర్ మనీంద్ర, ఎండి అయాన్ అలీ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. వీరికి మొమెంటో, ప్రశంస పత్రాలను బి.వి.పి తెలంగాణ ప్రాంత ప్యాట్రన్స్ హనుమంతరావు, అశ్విని సుబ్బారావు, బి.వి.పి రీజనల్ ప్రాంత బాధ్యులు ఈ.డి నాగరాజు,నాగేశ్వర్ గుప్తా,నాగ శేకర్ గుప్తా,శివరామకృష్ణ, సదాశివారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కాగా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొని బహుమతి సాధించినందుకు గాను వారితోపాటు గైడ్ టీచర్ ఆర్ సంతోష్ ను బి.వి.పి అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్, ఫైనాన్స్ కార్యదర్శి బి.వెంకట్ రెడ్డి, కన్వీనర్ వివేకానంద ప్రసాద్, బీసీ రామారావు, వెంకటరమణ,దామోదర్,సంతోష్ రెడ్డి తదితరులు అభినందించారు.

# గృహలక్ష్మి లబ్ధిదారులకు కూడా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం వర్తింపజేసి బిల్లులు చెల్లించాలి

**- ఆశతో ఎదురుచూస్తున్న ఆత్మకూరు మండల గృహలక్ష్మి లబ్ధిదారుల నిరుపేద కుటుంబాలు**

**- పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డికి వినతి పత్రం అందజేత**

ఆత్మకూరు నవంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండల వ్యాప్తంగా గృహలక్ష్మి లబ్ధిదారులు మాకు కూడా ఇందిరమ్మ లబ్ధిదారుల వలె గృహలక్ష్మి లబ్ధిదారులమైన మాకు బిల్లులు చెల్లించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2023 సంవత్సరంలో నిరుపేదల కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదల కు ప్రభుత్వం ఇల్లు కట్టుకోవాలని ఇంటి నిర్మాణ పత్రములు జారీచేసి ఇల్లు కట్టుకోమని చెప్పి కట్టుకున్న నిర్మాణాలకు బిల్లులు ఇవ్వకుండా చేసిన ప్రభుత్వం బిల్లు ఇవ్వాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగేల్లి రాజు, కొమ్ముల కిషోర్ ,జన్నారపు యాకూబ్ ,ఆర్ట్ తనుగుల శ్రీనివాస్, తనుగుల ఆనందం, తడుగుల చిన్న శ్రీనివాస్, నాగేల్లి పోచయ్య, నాగేల్లి సుగుణమ్మ ,చింటూ దితరులు పాల్గొన్నారు.





## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

### - బయ్యారం ఎస్ఐ తిరుపతి



బయ్యారం మేజర్ న్యూస్ సూర్య ఈనెల 15న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను మండలానికి చెందిన కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం మండల ఎస్ఐ తిరుపతి సూచించారు.క్రిమినల్ కంపౌండబుల్, సివిల్,ఆస్తి తగాదాలు,కుటుంబపరమైన,వైవాహిక జీవితానికి సంబంధించిన రాజీ పడదగిన కేసుల్లో పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని ఎస్ఐ తెలిపారు. ఇరు వర్గీయులు రాజీ పడటంతో సమస్య పరిష్కారం కావడమే కాకుండా,కక్షిదారుల విలువైన సమయం,డబ్బు ఆదా అవుతాయని ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతి అన్నారు.

## అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు

### - సూరం సుధాకర్ రెడ్డి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 10. రచయిత అందెశ్రీ హఠాన్మరణం తెలంగాణ సాహిత్య లోకాన్ని విషాదం లోకి నెట్టింది.ఆయన మృతిపై సూరం సుధాకర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రముఖ కవి,జయ జయహే తెలంగాణ ఉద్యమ గీత రచయిత డాక్టర్ అందెశ్రీ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందనీ తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమం, సాంస్కృతిక పోరాటంలో ఆయన పోషించిన పాత్ర సదా చిరస్మరణీయం.ఈ విషాద సమయంలో వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని సుధాకర్ రెడ్డి అన్నారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

## ప్రముఖ కవి అందెశ్రీ కి నివాళి





చెన్నారావుపేట నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర గేయం జయ జయహే తెలంగాణ రచయిత, ప్రముఖ కవి, పద్మశ్రీ అందెశ్రీ మరణించిన విషయం తెలుసుకుని, స్థానిక బోజేర్వు ఎంపీ యుపి ఎస్ పాఠశాల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా, పాఠశాల ఆవరణలో సోమవారం ఉదయం 10 గంటలకు నివాళులర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏర్ర రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. మొదటగా, అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి, కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ, అందెశ్రీ కేవలం ఒక కవి మాత్రమే కాదు, మన సంస్కృతి, భాష పట్ల అపారమైన ప్రేమను పెంచిన గొప్ప వ్యక్తి. ఆయన రచించిన 'జయ జయహే తెలంగాణ' పాట ప్రతి విద్యార్థికి స్ఫూర్తినిస్తుంది. వారి ఆకస్మిక మరణం సాహిత్య లోకానికి తీరని లోటు అని అన్నారు.విద్యార్థులు కూడా అందెశ్రీ పాటలను గుర్తు చేసుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. పాఠశాల తరపున నివాళులు అర్పించడం ద్వారా, గొప్ప వ్యక్తుల జీవితం మరియు వారి సేవలను గుర్తుంచుకోవాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్ రమేష్ రాజు శ్వేతా శ్రీ లు పాల్గొన్నారు.

# గర్జిస్తున్న గ్రామ సింహాలు

- భయాందోళనలో స్థానికులు
- పట్టించుకోని అధికారులు
- సుప్రీంకోర్టు చెప్పిన మారని అధికారుల తీరు



తరిగొప్పుల నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య :తరిగొప్పుల మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాలలో ఏ కాలనీలో చూసిన వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోతుండడంతో ప్రజలు బయటకు వెళ్లాలంటే , ఉదయం సాయంత్రం వాకింగ్ కి వెళ్లేవారు. పాఠశాలకు వెళ్లే సమయంలో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. అదమరిచి వాహనాలపై వెళ్లే వారిని కుక్కలు వెంబడిస్తున్నాయని దీని ద్వారా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని మండల ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు కరవడం వలన రేబీస్ వ్యాధి సోకుతుందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వీధి కుక్కలు రోడ్లపై, కాలనీల్లో స్వైర విహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసిన గుంపులుగా తిరుగుతున్నాయి. వీటిని చూసిన ప్రజలు హడలిపోతున్నారు నడుచుకుంటూ వెళు_న్న వారిపై విరుచుకుపడుతున్నాయి. ఇలా రోజుకో గ్రామంలో కుక్క కాటుతో బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. మరోపక్క రోడ్డుపై వాహనాలకు అడ్డం రావడం కారణంగా అనేక ప్రమాదాలు జరిగి మనుషుల కాళ్లు, చేతులు విరిగి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని చూసాం . స్థానిక గ్రామ పంచాయతీ, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ పోయిన సమయంలో భయంతో రోడ్లపై నడిచేందుకు ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. కనీసం అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుండి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ఇంత జరుగుతున్నా గ్రామ పంచాయతీ, వెటర్నరీ అధికారులు, చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో రోడ్ల చుట్టుపక్కల వ్యర్థాలు చికెన్ వ్యర్థాలు జంతు కళేబరాలు రోడ్ల వెంబడి పడివేయడంతో వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉంది. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పలు ప్రాంతాల్లో సంచరిస్తున్న కుక్కలను ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ, వెటర్నిటి విభాగం సిబ్బంది పట్టుకుని వీధి కుక్కల బెడద నుండి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.ఇటీవల బస్టాండ్ లో ఆసుపత్రి ప్రజా ప్రాంగణాలలో కుక్కలు కనబడకూడదని ప్రజల యొక్క భద్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి కుక్కల బెడద లేకుండా చూడాలని, సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది అయినా కూడా అధికారులలో ఏ మాత్రం చలనం లేకపోవడంతో ప్రజలు అధికారుల తీరిపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కలు బెడద లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# నీర కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## - తెలంగాణ గీత పనివారల సంఘం జిల్లా కోశాధికారి నక్క నాగార్జున

మహబూబాబాద్ నవంబర్10, మేజర్ న్యూస్ (సూర్య) : ప్రతి మండలంలో నీర కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా కోశాధికారి నక్క నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర గీత పనివారాల సంఘం రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ లో ఎక్సైజ్ శాఖ జిల్లా కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, అనంతరం ఎక్సైజ్ శాఖ సూపర్ డెంట్ బి కిరణ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత వృత్తిలో ఉండి గీత వృత్తిదారులకు చెల్లించవలసిన రూ,13 కోట్ల ఎక్స్ గ్రేషియా బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని,గీత వృత్తిలో ఉండి సభ్యత్వం గుర్తింపు కార్డు లేని గీత కార్మికులకు సభ్యత్వాలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గీత వృత్తిదారులకు గీత వృత్తి పరికరాలు బైకులు మోపెడ్స్ఇవ్వాలని కోరారు.జీవో 1/70 అమలులో ఉన్న ఏజెన్సీ జిల్లాల్లో గీత వృత్తిదారులకు టి ఎఫ్ టి లు, సొసైటీలు మంజూరు చేసి వారికి ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలు వర్తింప చేయాలని,అన్ని సొసైటీలు, టి ఎఫ్ టి లకు వన పెంపకానికి పది ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కిల్స్ యూనివర్సిటీలో గీత వృత్తిదారులకు గీత వృత్తి శిక్షణ పరిశోధన మరియు అభివృద్ధిపై శిక్షణ కోర్సులను ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం నాయకులు మంగ వెంకన్న గౌడ్, రాసమల్ల పెద్ద వెంకన్న గౌడ్, బొమ్మకంటి ఎల్లయ్య గౌడ్, రాసమల్ల వీరన్న గౌడ్,బొమ్మకంటి శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ముళ్ళపొదల తొలగింపు



దామెర:సూర్య(మేజర్ న్యూస్) మండలంలోని ఒగ్లాపూర్ నుండి దమ్మన్నపేట గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో దట్టంగా ఉన్న ముళ్ళ చెట్లను దమ్మన్నపేట గ్రామానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ దుబాసి అనిల్ ఆధ్వర్యంలో డోజర్ సహాయంతో రోడ్డు వెంబటి ఉన్నటువంటి ముళ్ళ పొదలను ముళ్ళ చెట్లను పిచ్చి మొక్కలను తొలగించి రోడ్డు వెంబటి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను చదును చేయించారు. ఈ సందర్భంగా దమ్మన్నపేటతో పాటు ఇతర గ్రామాల ప్రజలు పలువురు దుబాసి అనిల్ ను అనుసరించి రోడ్డు ప్రమాదాల నివారణకు తోడ్పడాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పుల్యాల రాణిరఘుపతిరెడ్డి, పాండవుల బిక్షపతి, గ్రామస్తులు ఏన్ రెడ్డి నరసింహారెడ్డి, తిగుళ్ల చిన్నకొమురయ్య, తిగుళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ విద్యాలయానికి ఫ్యాన్ల బహుకరణ





చెన్నారావుపేట నవంబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూరిబావిద్యాలయానికి జెడ్పిహెచ్ఎస్ జల్లి పాఠశాల మ్యాస్ ఉపాధ్యాయు డు పుల్లూరు జగన్మోహన్ ద్వారా.రూరల్ స్కూల్ ఎంపవర్మెంట్ సంస్థ తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా కేశవరాజు కేజీబీ విద్యాలయానికి లక్ష 15 వేల రూపాయల విలువగల సీలింగ్ ఫ్యాన్ లను.విద్యార్థుల సౌకర్యం కోసం కేజీబీవీ ప్రిన్సిపల్ జ్యోతి, ఎంఈఓ బైరి సరళ చేతుల మీదుగా పాఠశాలకు అందజేయడం జరిగింది. విద్యార్థిని ఉపాధ్యాయులు సంతోషంగా కృతజ్ఞతలు తెలియజేశారు

# జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



భీమదేవరపల్లి, నవంబర్ 10(మేజర్ న్యూస్ సూర్య) : టి-శాట్, తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హనుమ కొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో గట్లనర్సింగాపూర్ పాఠశాల విద్యార్థులు మేటి ప్రతిభ చూపారు. క్విజ్ పోటీల్లో మెరుగు సంహిత ద్వితీయ బహుమతి, ఎస్సే రైటింగ్ విభాగంలో బొంతల సృజన తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు డోరి రమేష్ విద్యార్థులు సాధించిన విజయంపై అభినందనలు తెలిపారు. బహుమతులు అందుకున్న విద్యార్థులను ఉపాధ్యా యులు భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, విజయ్, ఉమా, స్రవ ంతి, సహన, స్వర్ణలత, కవిత, లక్ష్మణ్, నవీన్ కుమార్, మౌనిక, లలిత అభినందించారు.

# భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- సిపిఎం మండల కార్యదర్శి సైదులు**

**- భూసమస్యలపై తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత**



నెల్లికుదురునవంబర్ 10 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని వివిధ గ్రామాలలో భూముల సమస్యలు పెండింగ్లో ఉన్నాయని తక్షణమేవాటినిపరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక తహసిల్దారు సిహెచ్ నరేష్ కు భూ సమస్యలపైవినతి పత్రం సమర్పించారు. అనంతరం సైదులు మాట్లాడుతూ మండలంలో గతంలో భూభారతిలో పెట్టుకున్న భూ సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములుఅక్రమనకు గురవుతున్నాయని జిల్లా డివిజన్ మండల రెవెన్యూ అధికారులకు గతంలో విన్నవించిన పట్టించుకోవడంలో జాప్యం జరిగిందని అన్నారు.తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వభూములకు హద్దులుప్రకటించి భూములు కాపాడాలనిప్రభుత్వాన్నికోరారు.ప్రభుత్వభూముల లో బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించారు,లేన్నట్లయితేప్రజలను సమీకరించి ఆందోళన పోరాట నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

# రైతుల పక్షాన సిపిఎం నిలుస్తుంది

**- వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్**



భీమదేవరపల్లి, నవంబర్ 10(మేజర్ న్యూస్ సూర్య): ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా భీమదేవరపల్లి మండలంలోని అనేక పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పంటలు చేతికందే సమయంలో అకాల వర్షం కారణంగా నేలకొరిగి రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. ఈ నేపథ్యంలో సిపిఎం మండల కార్యదర్శి అజ్మీర బిక్షపతి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పంట పొలాలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ..అకాల వర్షాల వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొన్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రతి ఎకరాకు కనీసం రూ.50 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు భూనాద్రి వెంకటేశ్వర్లు, బానోతు తిరుపతి, బానోతు రాజు, వేలు రజిత పాల్గొన్నారు.

# ప్రముఖ కవి రచయిత అందెశ్రీ కి నివాళులు

**- తెలంగాణ ఉద్యమ కళాకారుడు చింత పరశురాములు**



దేవరుప్పుల నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ కవి, ప్రముఖ రచయిత అందెశ్రీ అకాల మరణం సాహితీ లోకాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టిందని దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు చింత పరశురాములు అన్నారు. సోమవారం చింత పరశు రాములు ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అందెశ్రీకి నివాళిగా పాట పాడారు. పల్లెటూరిలో పశువుల కాపరిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం.. అంచెలంచెలుగా ఎదిగి తమ గ్రామానికి సైతం ఎంతో పేరు తీసుకొచ్చిందని వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జోగు సుదర్శన్ జోగు సుధాకర్ జోగు మధు అంకాల సోమయ్య బొద్దుల సమ్మయ్య చింత ప్రసాద్ బి.యాదయ్య పిల్లలమర్రి మచ్చ గిరి జోగు కిరణ్ కుమార్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు

**- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము**



కొడకండ్ల,నవంబర్ 10మేజర్ న్యూస్ (సూర్య) : రచయిత అందెశ్రీ హఠాన్మరణం తెలంగాణ సాహిత్య లోకాన్ని విషాదం లోకి నెట్టింది.ఆయన మృతిపై మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రముఖ కవి,జయ జయహే తెలంగాణ ఉద్యమ గీత రచయిత డాక్టర్ అందెశ్రీ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందనీ తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమం, సాంస్కృతిక పోరాటంలో ఆయన పోషించిన పాత్ర సదా చీరస్మరణీయం.ఈ విషాద సమయంలో వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము అన్నారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**- కేసు నమోదు**

**- ఎస్సై పిల్లల రాజు**



దంతాలపల్లి,నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): అక్రమంగా లారీలో పిడిఎస్ బియ్యాన్ని తరలి స్తుండగా పట్టు కున్నట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం దంతాలపల్లి మండల కేంద్రంలో పోలీసు శాఖ, జిల్లా సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా చేస్తున్న తనిఖీల్లో ఖమ్మం నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఎపి 02 టిసి 2893 నెంబర్ గల లారీలో అక్ర మంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని మండల కేంద్ర శివారు రాజస్థాన్ దాబా వద్ద పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# లోక కల్యాణం కోసం రాములోరి బ్రహ్మోత్సవాలు

**- రెడ్యాలలో కనుల పండుగగా రాములోరి వేడుకలు**



మహబూబాబాద్ నవంబర్10మేజర్ న్యూస్ (సూర్య): లోక కల్యాణం కోసం ప్రతి ఏటా రెడ్యాల గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారోత్సవాలలో భాగంగా పంచమా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సవిందాన్ బచావో రాష్ట్ర కమిటీ సభ్యులు,మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం అయ్యాయని,ఈ సారి విశేషంగా ధ్వజారోహణం, ద్వాదశ ఆరాధన, సప్తవరణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ బ్రహ్మోత్సవాలు పాంచరాత్ర ఆగమోక్తముగా శ్రీమాన్ కిదాంబి నరసింహదేశికన్ స్వామివారి బృందముచే నిర్వహించారు.ఈ బ్రహ్మోత్సవాలు పేంటీ నుండి 13వరకు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణ కిషోర్ త్రిపాఠి ,గ్రామ పెద్దలు నర్సింగం శ్రీనివాస్,కుడుముల సురేందర్, సోమయ్య,దేవయ్య,నూకల వెంకటయ్య ,మా అసోసియేషన్ అధ్యక్షుడు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ మండల నాయకులు



నెల్లికుదురు నవంబర్10మేజర్ న్యూస్(సూర్య) : మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ - సీతామహాలక్ష్మిదంపతుల కుమార్తె తేజస్వి-తేజ నాయక్ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమం పి ఎస్ ఆర్ కన్వెన్షన్ మహబూబాబాద్ లోసోమవారం జరుగుతున్న క్రమంలో ఈ వివాహ రిసెప్షన్ వేడుకలో మండలబిఆర్ఎస్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నెల్లికుదురు మండల అధ్యక్షులు పరుపాటి వెంకటరెడ్డి,ఆర్ఎస్ఎస్ మండల మాజీ కోఆర్డినేటర్ కాసంవెంకటేశ్వర్ రెడ్డి,ఎంపీటీసీలఫోరంమాజీమండలఅధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్, సర్పంచ్లఫోరంమాజీమండల అధ్యక్షులు బానోత్ భీముడు పిఎసిఎస్ చైర్మన్ గుండావెంకన్న,వైస్ చైర్మన్ బానోత్ బొజ్య నాయక్, మండల యూత్ అధ్యక్షులు హెచ్ అశ్విన్, పట్టణ అధ్యక్షులు గొట్టిముక్కులఆదిరెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి వారి పెల్లి వెంకటేష్,డైరెక్టర్ వెంకట్ రెడ్డి, మండలమాజీ యూత్ అధ్యక్షుడు మంద అశోక్,మండల సోషల్ మీడియా ఇంచార్జీ ఎడ్ల మహేష్, హచ్ నాయక్,మండలయూత్ ఉపాధ్యక్షులు కారం ప్రశాంత్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల కార్తీక వనభోజనాలు





హసన్ పర్తి, నవంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా ఆర్య వైశ్య మహా సభ అధ్వర్యంలో భీమారం సమీపంలోని మామిడి తోటలో సోమవారం జిల్లా ప్రథమ వార్షికోత్సవము, కార్తీక వనభోజనాలు ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు తోట సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన వరంగల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు సామాజిక సేవతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని, ఆర్థికంగా వెనుక బడిన ఆర్యవైశ్యుల అభ్యున్నతికి, అపరిష్కృత సమస్యల పరిష్కారానికి, మన ఐక్యతను చాటాలని, ముందు ముందు రాజకీయంగా ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా శివలింగం, ఉసిరి చెట్టు, గో మాతను ఏర్పాటు చేశారు. ఆటలు, పాటలు, దాండియా, తంబోలాతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఉర్రూత లూగిం చాయి. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దొడ్డ. మోహన్ రావు, కోశాధికారి శ్రీరాం రవిందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెనిశెట్టి రఘు, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, యూత్ అధ్యక్షులు సతీష్, సేవాదళ్ అధ్యక్షులు నాగ భూషణం,యూత్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చకిలం, రాజేశ్వర్ రావు, కొనిశెట్టి. మునిందర్, రవ్వ. రమేశ్, వేణు, విజయ్, పెద్దీష్, సాంబమూర్తి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ రిజర్వేషన్ల ఉద్యమం

- బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ జరగాల్సిందే
- పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు బీసీ రిజర్వేషన్ల ఉద్యమంలో పాల్గొనాలి
- వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్, వద్దకొండ వేణుగోపాల్ గౌడ్



హసన్ పర్తి, నవంబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి పురుడు పోసుకున్న కాకతీయ యూనివర్సిటీ గడ్డ మీద మళ్లీ బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్పించి, బీసీలకు సత్వర న్యాయం చేయాలని, మేమెంతో మాకంతా వాటా అంటూ ధర్మంగా పోరాడుతున్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్డీఎల్సీ ప్రాంగణంలో బీసీ విద్యార్థి జేఏసీ కాకతీయ యూనివర్సిటీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ..బీసీ విద్యార్థులు ధర్మదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ ధర్మదీక్షను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీ కులస్తులకు రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి, అగ్రవర్ణ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గాను, ఓట్లు వేసే యంత్రాలుగాను మిగిలిపోయారన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటే, కేవలం బీసీలకు మాత్రం రిజర్వేషన్లు లేని కారణంగా రాజకీయంగా, ఆర్థికంగా అణచివేతకు గురిచేయబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థులు చేస్తున్న ధర్మదీక్షతోనైనా కేంద్ర ప్రభుత్వం బీసీలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్లను కల్పించేందుకు ముందుకు రావాలని, లేనియెడల ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి పటిష్టం చేసి, గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరుబాట పట్టి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. కేయూ పాలకమండలి సభ్యులు, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా. చిర్ర రాజు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం పంతానికి పోయి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును అడ్డుకొని బీసీలకు అన్యాయం చేయొద్దని, బీసీ రిజర్వేషన్లను కల్పిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి పేరు వస్తుందని, బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఆయన ఆరోపించారు. అగ్రవర్ణ రాజకీయ పార్టీలలోని నాయకులంతా పార్టీలకతీతంగా బీసీ ఉద్యమంలో కలిసి రాకపోతే వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. కొందరు అగ్రవర్ణ పార్టీలకు తలొగ్గిన నేతలు బీసీ ఉద్యమాన్ని నీరు కార్చేందుకు కుట్రలు చేస్తున్నారని, వారిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ విద్యార్థులు రిజర్వేషన్లను సాధించేందుకు పోరుబాట పట్టారని, వారి పోరాటం ఉగ్రరూపం దాల్చకముందే కేంద్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చి బీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్మదీక్షను తెలుగు డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి మామిడి లింగయ్య నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి బీసీ జేఏసీ వైస్ చైర్మన్లు బోనగాని యాదగిరి గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, దొడ్డపల్లి రఘుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బీసీ నాయకులు బక్కి అవినాష్, ప్రొఫెసర్లు మంద సారంగపాణి, శ్రీనివాసరావు, ఆకుతోట శ్రీనివాస్, సంఘాని మల్లేశ్వర్, కృష్ణ యాదవ్, సంకినేని వెంకన్న, రమేష్, బీసీ విద్యార్థి నాయకులు సుమన్, అజయ్, గణేష్, రాజశేఖర్, రాజ్ కుమార్, నితిన్, సంజీవ్, రాజేష్, అనిల్, వినోద్, సాయి కృష్ణ,మహేష్, నాగరాజ్ యాదవ్, నాగరాజు పటేల్, చిర్ర సుమన్, వేముల మహేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలో శ్రీ వివేకవర్ధిని విద్యార్థులకు ప్రథమ స్థానం

కేసముద్రం,నవంబర్ 10: ట్రస్మా మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచారు. జమాండ్లపల్లి విద్యా భారతి గురుకుల విద్యాలయంలో ఈనెల 8, 9 తేదీలలో నిర్వహించిన పోటీల్లో ఖో ఖో విభాగంలో పాల్గొన్న విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారు.ఈ విజయంపై పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ విద్యార్థులను, పిఈటిని అభినందిస్తూ,వారి కృషి, క్రమశిక్షణ వల్లే ఈ విజయాన్ని సాధించ గలిగారని తెలిపారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై దీపిక విద్యార్థులకు బహుమతులు ప్రదా నం చేశారు.ఈ కార్యక్రమ ంలో వివిధ పాఠశాలల కరస్పాం డెంట్లు,బాధ్యులుపాల్గొని విద్యార్థులను అభినందించారు.



## ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

- డాక్టర్ రవి రాథోడ్






కేసముద్రం,నవంబర్ 10: మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ లోని కీర్తి ప్రైవేట్ ఆసుపత్రి, కేసముద్రంలోని శ్రీ శ్రీనివాస ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి రాథోడ్ మాట్లాడుతూ..క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రులు, యునాని, ఆయుర్వేద , యోగ, ఫిజియోథెరపీ సెంటర్ లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కన్సల్టింగ్ డాక్టర్ వివరాలు, వారి సర్టిఫికెట్ లు అందుబాటులో ఉండాలని,వారు అందించే సేవలకు తీసుకునే రుసుముల ధరల పట్టిక అందరికీ కనిపించే విధం గా ప్రదర్శించాలని,గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు, ఆడ మగ అని చెప్పినచో చట్టరీత్య చర్యలు తీసుకోబడునని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి.సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కే. ప్రసాద్, కె. వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్,లోక్య హెచ్ఈఓ, మనోహర్ ఎల్డి పాల్గొన్నారు.

## బచ్చన్నపేట ఎంపీవో వెంకట మల్లికార్జున్ అక్రమ వసూళ్లు

- కార్యదర్శులను మానసికంగా హింసిస్తూ ఒక్కొక్కరి వద్ద నెలకు 3000 రూపాయలు అక్రమ వసూలు ఎంపీవో వెంకట
- మల్లికార్జున్ ఆగడాలను తట్టుకోలేక వారి నుండి కాపాడాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



బచ్చన్నపేట నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య ) బచ్చన్నపేట మండల ఎంపీవో ఏ.వెంకట మల్లికార్జున్ ఇతను బచ్చన్నపేట మండల ఇంచార్జి ఎంపీడీఓ గా 1 సంవత్సర కాలం పని చేశాడు, ఇతను పంచాయితీ కార్యదర్శి లను మానసికంగా హింసిస్తూ ,ఒక్కొక్క కార్యదర్శి వద్ద సుమారు ప్రతి నెల 3000 రూ'లు తన కారు డ్రైవర్ ఎండీ. అజీమ్ కు మరియు ఎంపీవో ఫోన్ కు ఫోన్ పే చేయించుకున్నారు అని ఇది కాకుండా అనేక సార్లు డబ్బులు డిమాండ్ చేసి వసూలు చేస్తున్నాడు తన వ్యక్తిగత కారుకు పెట్రోల్ ఖర్చులు ఇవ్వాలని, డిమాండ్ వారి వల్ల మా కుటుంబాలను పోషించుకో లేక పోతున్నాం, మమ్ములను ఎంపీవో, అక్రమ వసూళ్ల నుండి మరియు మానసిక ఒత్తిడి నుండి కాపాడాలి అని కోరుతూ జనగామ కలెక్టరేట్ లో గ్రీవెన్స్ సెల్ లో. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్విన్ భాష కు, డీపీవోకు బచ్చన్నపేట మండల 18 మంది పంచాయతీ కార్యదర్శులు కలిసి ఫిర్యాదు చేశారు.

# రాముడు పాదం మోపిన నేల

# జిడికల్ జిడికంటి పుణ్యక్షేత్రం

- అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం
- కోలాహలంగా మారిన ఆలయ ప్రాంగణం
- వేలది భక్త జనంతో మార్మోగిన శ్రీసీతారామ నామస్మరణ

లింగాలఘణపురం నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : శ్రీ జీడికంటి రామచంద్రస్వామి తిరుక్కళ్యాణ మహొత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు కడియం శ్రీహరి తో పాటుగా మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి





లింగాలఘణపురం మండలం జీడికల్ గ్రామంలోని శ్రీ వీరాచల జీడికంటి రామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస శుభ సందర్భంగా స్వామివారి తిరుకళ్యాణ మహొత్సవం అశేష భక్తజనవాహిని మధ్యలో అంగరంగ వైభవంగా జరుగగా స్థానిక శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి తో పాటుగా ఆలయ అభివృద్ధి ప్రదాత మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీ గుడి వంశీధర్ రెడ్డి హాజరయ్యారు.వారితో పాటుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ కొల్లూరి శివకుమార్ మరియు పార్టీ ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



గార్ల నవంబర్ 10 మేజర్ న్యూస్ ( సూర్య ) : గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా సోమవారం గార్ల లో జరుగుతున్న కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా. బోడేపూడి కిరణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల పెంపకందారులు తమ పశువులకి గాలికుంటువ్యాధి నివారణా టీకాలు వేయించాలని కోరారు. గాలికుంటు వ్యాధి వలన పశువులలో జ్వరం పాల ఉత్పత్తి తగ్గడం పునరుత్పత్తి సామర్థ్యం తగ్గడం పనిసామర్థ్యం తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయని టీకాలు వేయించడం వలన గాలికుంటు వ్యాధి రాకుండా నివారించవచ్చని ఈ టీకాలు సురక్షితమైనదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డా. సురేష్ కుమార్ సిబ్బంది శేఖర్ చందులాల్ సంజీవ్ రవి నగేష్ రైతులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలల మధ్య ఖో ఖో క్రీడా పోటాపోటీ



నర్సింహులపేట,నవంబర్10 సూర్య మేజర్ న్యూస్.జిల్లా స్థాయి అండర్ 14,17 ఖో ఖో పోటీల్లో దంతాలపెల్లి మండల కేంద్రంలో ఉన్న అక్షర హైస్కూలు పాఠశాల క్రీడాకారులు రెండవ బహుమతి గెలుచుకుని సత్తా చాటారు.ఈనెల 08వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి ప్రైవేట్ పాఠశాలల ఖో ఖో క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో నర్సింహులపేట గ్రామానికి చెందిన పోలీస్ హెూం గార్డు నయీంపాషా



కూతుర్లు షైనాజ్,సనాఇద్దరూ పాల్గొన్నారు.ఈ జట్టుకు ఖో ఖో కెప్టెన్ గా షైనాజ్ వ్యవహరించడం విశేషం కాగా.. అటు అక్షర హైస్కూల్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు ఇటు నర్సింహులపేట మండల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ షైనాజ్,సనా ను అభినందించి ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నారు.ఈసందర్భంగా షైనాజ్,సనా మాట్లాడుతూ..మమ్ములను ప్రోత్సహించిన యాజమాన్యానికి, వ్యాయామ కోచ్ అనిల్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం




గార్ల నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) : మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి. రాజు అధ్యక్షతన అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జంటపద్దు విధానం ప్రాముఖ్యత, వినియోగం గురించి వివరించారు.1494లో ప్రముఖ గణిత శాస్త్రవేత్త లూకా ఫసియోలి తాను రచించిన “సమ్మిడి ఆర్థమెటిక” ప్రచురణ వార్షికోత్సవాన్ని నవంబర్ 10 న నిర్వహించడం జరిగిందని ఈయన జంట పద్దు(డెబిట్,క్రెడిట్) విధానాన్ని ప్రపంచానికి పరిచయము చేశారని, అలాగే 1972 నవంబర్ 10 న కాలిఫోర్నియా యూనివర్సిటీలో మొట్టమొదటి సారిగా ఈ అంతర్జాతీయ దినోత్స వాన్ని నిర్వహించారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగూర్ డాక్టర్ ఎం రామ్మోహన్ రావు డాక్టర్ డి చార్లీ డాక్టర్ సుందరయ్య వీరన్న స్వరూప రాణి అనుష లావణ్య బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం,పట్టిక,నాటు సారా స్వాధీనం

- రెండు ద్విచక్ర వాహనాలు సీజ్
- ఇద్దరిపై కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన ఎస్ఐ క్రాంతి కిరణ్

కేసముద్రం,నవంబర్ 10: అక్రమంగా తరలిస్తున్న 10 క్వింటాళ్ల నల్ల బెల్లం,50 కిలోల పట్టిక, 40 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి, నల్లబెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. సోమవారం ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూర్ నుండి నల్లబెల్లం, పట్టికలను తెచ్చి ఓ చోట డంప్ చేసి కేసముద్రం పరిదిలోని ముత్యాలమ్మ తండా, తౌర్య తండాలలో విక్రయిస్తున్నారని తెలిసిన విశ్వసనీయ సమాచారం మేరకు తన పోలీస్ సిబ్బందితో కలసి ఆదివారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముత్యాలమ్మతండా శివారులో నల్లబెల్లం, పట్టిక, నాటు సారాయిని ను తరలిస్తున్న కేసముద్రం మండలంలోని ముత్యాలమ్మ తండా కు మాలోత్ అశోక్, తౌర్య తండాకు చెందిన గుగులోత్ సురేష్ లను పట్టుకుని వారి వద్ద నల్ల బెల్లం,పట్టిక ,నాటు సారాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నల్ల బెల్లం, పట్టిక ,నాటు సారాయిని అక్రమంగా తరలితున్న రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. స్వాదీన పరచుకున్న నల్లబెల్లం, పట్టిక, నాటుసారా విలువ రూ.1,20,000 ఉంటుందని ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. మండలంలో ఎవరైనా నల్ల బెల్లం, పట్టిక నాటు సారాయి వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్ఐ క్రాంతి కిరణ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ క్రాంతి కిరణ్, సెకండ్ ఎస్ఐ పి.నరేష్, పోలీసు సిబ్బందిని సీఐ వై.సత్యనారాయణ అభినందించారు.

## ప్రముఖ కవి అందెశ్రీ కి మాజీ సర్పంచ్ నివాళి



కొడకండ్ల, నవంబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర గేయం జయ జయహే తెలంగాణ రచయిత, ప్రముఖ కవి, పద్మశ్రీ అందెశ్రీ మరణించిన విషయం తెలుసుకుని, స్థానిక మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, స్థానిక నివాసంలో సోమవారం ఉదయం 10 గంటలకు నివాళులర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. మొదటగా, అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి, కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వచ్చిన ప్రముఖులు మరియు కార్యకర్తలు మాట్లాడుతూ, అందెశ్రీ కేవలం ఒక కవి మాత్రమే కాదు, మన సంస్కృతి, భాష పట్ల అపారమైన ప్రేమను పెంచిన గొప్ప వ్యక్తి. ఆయన రచించిన ‘జయ జయహే తెలంగాణ’ పాట ప్రతి విద్యార్థికి స్ఫూర్తినిస్తుంది. వారి ఆకస్మిక మరణం సాహిత్య లోకానికి తీరని లోటు అని అన్నారు.విద్యార్థులు కూడా అందెశ్రీ పాటలను గుర్తు చేసుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. స్థానిక ప్రజల తరపున నివాళులు అర్పించడం ద్వారా, గొప్ప వ్యక్తుల జీవితం మరియు వారి సేవలను గుర్తుంచుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అందే మల్లేష్ అందే ఎల్లయ్య అందే వెంకన్న పాల్గొన్నారు.